వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 09, మే 2024 | 16 పేజీలు

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య
- సహాయ రిజర్నింగ్ అధికారులు తహసీల్దార్లతో పలు అంశాలపై సమీక్ష

16 పేజీలో



**వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తిచేసి మే 13వ తేదీన ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సర్వసన్నదం కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదే శించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ




వివరాలు 2 లో..



# కాంగ్రెస్, బీఆర్ఎస్ తోడు దొంగలు

- అవినీతి, కుంభకోణాలకు కేరాఫ్‌గా మారాయి
- కాంగ్రెస్ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీ
- ఇండియా కూటమి వస్తే ఏడాదికో పీఎం
- తెలంగాణలో అభివృద్ధి లేదు
- సుస్థిరపాలన బీజేపీతోనే సాధ్యం
- అన్నదాతకు అత్యంత ప్రాధాన్యం
- జనసభలో ప్రధాని నరేంద్ర మోదీ

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ తిమ్మాపుర్‌లో బుధవారం నిర్వహించిన బీజేపీ జనసభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణానికి పాల్పడిందని, ఆ పార్టీని రక్షించే పనిలో కాంగ్రెస్ ఉందని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖాజనా ఖాళీ అయిపోందని ఆరోపించారు. ఆర్ఆర్ టాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్..టాక్స్ వసూలు చేసి ఢిల్లీలో ఉన్న మరో ఆర్‌కు కప్పం కడుతున్నారని విమర్శించారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. అన్నదాతకు బీజేపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశామన్నారు. రామగుండంలో ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించామని తెలిపారు. రికార్డు స్థాయిలో ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేశామని తెలిపారు. అన్నదాతలకు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తున్నామని గుర్తు చేశారు. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసినా దీనిని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం మరిచారని ఆరోపించారు.

**బీజేపీ అండగా వరంగల్..**

ఎన్నికలు ఎప్పుడు జరిగినా వరంగల్ ప్రజలు బీజేపీకి అండగా ఉంటారని మోదీ కొనియాడారు. 40 ఏళ్ల క్రితమే హనుమకొండలో బీజేపీ జెండా ఎగిరిందని గుర్తు చేశారు. బీజేపీ ఎంపీగా దివంగత నేత జంగారెడ్డి గెలిపించారని తెలిపారు. వికసిత్ భారత్ కావాలని, భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచ వ్యాప్తంగా కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా

అస్థిరత,

2 లో..



15 పేజీలో

# ఈ సమస్యల వైపు ఏదీ నేతల చూపు

- దశాబ్దాల తరబడిగా నిర్లక్ష్యం,
- ఊసే లేని మార్కెట్ యార్డు
- జాడ లేని ఫైర్‌స్టేషన్,
- భవనమున్నా వైద్యులు లేరు
- కాలం చెల్లుతున్న పాకాలవాగు వంతెన
- మరిచిపోయిన గండిచెరువు రిజర్వాయర్
- చుట్టు చెరువులున్నా నిండని వైనం

**గూడూరు, ప్రభాతవార్త** గూడూరు ప్రాంతం క్రమేపి అనేక ఆవాస ప్రాంతాలుగా విస్తరిస్తున్నా యేటేటా జనాభా పెరుగుతున్నా కొన్ని



# ట్రైన్ వస్తేనే ఉద్యోగులు వస్తారు...

2 లో..



మహబూబాబాద్, ప్రభాతవార్త

- సమయ పాలన పాటించని కలెక్టరేట్ ఉద్యోగులు
- స్థానికతను విస్మరించిన ఉద్యోగులు
- అధికారుల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న జిల్లా అధికారి

# ట్రైన్ వస్తేనే ఉద్యోగులు వస్తారు

**మొదటి పేజి తరువాయి :**
**మహబూబాబాద్,మే8,ప్రభాతవార్త**

జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులు స్థానికతను మరిచి తమ ఇష్టం వచ్చినట్లుగా కలెక్టరేట్ కార్యాలయానికి వస్తున్నారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పనులు ప్రారంభం కావాలంటే స్టేషన్‌లో ట్రైన్ కూత వినపడాల్సిందే. స్టేషన్‌లో ట్రైన్ ఆలస్యమైతే కలెక్టరేట్‌లో పనులు ఎక్కడివక్కడే స్థంభించిపోతాయి. ఇందులో భాగంగా బుధవారం కొంతమంది ఉద్యోగులు మధ్యాహ్నం ఈస్ట్‌కోస్ట్ ట్రైన్‌కు కూడా వచ్చి మధ్యాహ్నం 12.30గంటలకు తమ విధుల్లో చేరారు. వారు వచ్చి సీట్లో కూర్చొని ఫైల్స్ ఓపెన్ చేసే సరికి భోజన సమయం అవుతుంది. వారు తిరిగి విధుల్లో చేరాలంటే మధ్యాహ్నం 2గంటలు కావాల్సిందే. దీంతో వివిధ శాఖల్లో పనులు ఉన్న వారు ఉదయం 10గంటలకు వచ్చి వారి కార్యాలయాల ఎదురుగా కూర్చొని వారు ఎప్పుడు సీట్లోకి వస్తారోనని కండ్లు కాయలు కాసే వరకు ఎదురు చూడడం సామాన్య ప్రజల వంత వుతుంది. తీరా వారి సమస్యలు చెప్పే సరికి మధ్యాహ్నం భోజనం సమయం అయిందని తర్వాత రాండని చెప్పడంతో బాధితులు తీవ్ర నిరాశాతో వెనుతిరిగిపోతున్నారు. మళ్లీ వారు సీట్లో కూర్చొగా మా పనులు చేయాలని వచ్చినవారు అడుగగా మేము వేరే పనిలో ఉన్నాం మీరు రేపు రండని చెప్పి వారిని పంపిస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టరేట్‌లో ఇలా ఉంటే ఇక ఇతర శాఖల్లో ఉన్న పరిస్థితి ఎలా ఉంటోందో చెపాల్సిన పనిలేదు. కార్యాలయ ఉద్యోగులు అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తూ సామాన్యుల గోడు పట్టించు కోకుండా ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. కలెక్టరేట్ ఉద్యోగులకు అన్ని రకాల సదు పాయాలు, బిల్లులు అందజేస్తున్నా వారు స్థానికత పాటించకుండా తమ ఇష్టానుసారంగా ఇతర జిల్లాల నుండి వస్తూ ఉద్యోగాలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. ఇంతా జరుగుతున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు



వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం కలెక్టరేట్ దృష్టికి వస్తేనే పరిష్కారం అవుతాయని వారు ఎంతో దూరం నుండి కలెక్టరేట్‌కు వచ్చి పిర్యాదు చేద్దామంటే తీరా కార్యాలయంలో ఖాళీ కుర్చిలే దర్శనమిస్తున్నాయని వారు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైనా జిల్లా బాస్ సంబందిత అధికారులపై చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిపి ప్రత్యేక అధికారి

**ఏటూర్‌నాగారం, మే 08, ప్రభాతవార్త:**



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను స్థానిక గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి టివి దామోదర స్వామి మరియు పంచాయతీ కార్యదర్శి రమాదేవిలు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా మరియు మరుగు దొడ్లు, మంచినీటి సరఫరా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్, సర్వ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ తోడుదొంగలు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, అశాంతి, విపత్తులు నెలకొన్నాయని, భారత్ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందకే మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలని ప్రధాని మోదీ కోరారు.

**కాంగ్రెస్ అబద్దాల కోరు...**

కాంగ్రెస్ ఎంతటి అబద్దాలకోరో వరంగల్ ప్రజలకు తెలుసని మోదీ గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతు రుణామాఫీ చేస్తామని, ప్రతి ఒక్క రైతుకు రైతు బంధు అందజేస్తామని, మహిళలకు రూ.2500 ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. మళ్లీ ఆగస్టు 15న రైతు మందు అంటూ కొత్తగా ప్రచారం చేస్తునారని ఆరోపించారు. వేములవాడ రాజన్న మీద ఒట్టు వేస్తూ సనాతన ధర్మంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ఒట్లను వేసేవారిని నమ్మొద్దన్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే రైతుబంద్‌పై కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేస్తుందని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ పాలనలో పాపాలను ప్రజలు చూశారని మోదీ గుర్తు చేశారు. రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదని, మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి



ముస్లింలకు ఇచ్చారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాత్రం కాంగ్రెస్ వైఖరి చెప్పడం లేదని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. కేంద్రంలో మొదటిసారి బీజేపీ అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశాం..రెండో సారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేశామని తెలిపారు. ఆ ఆదివాసి బిడ్డను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించి ఓడించాలని యత్నించిందని ఆరోపించారు. మన దేశంలో చాలా మంది ప్రజలు శరీరరంగు నలుపు ఉంటుందని, దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా ..? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలి అని మోదీ తెలిపారు. దక్షణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్‌పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని, శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే తాను సహించబోనని ప్రధాని హెచ్చరించారు.








**ఎన్డీఏ కూటమి విజయం..**

ఇప్పటి వరకు దేశంలో మూడో విడత ఎన్నికలు పూర్తయ్యాయని ప్రధాని తెలిపారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూతద్దం పెట్టి చూసిన కనిపించడం లేదని అన్నారు. . వ్యవసాయ ఆర్థిక రంగాలను కాంగ్రెస్ పార్టీ సమస్యలుగా మార్చి ందని ఆరోపించారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళితే ప్రమాదమని హెచ్చరించారు. ఇండియా కుటమి వస్తే..ఏడాదికో పీఎం చేస్తారని హెచ్చ రించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడా లన్నారు. వేదికపై నుంచి వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్, మహబూబాబాద్ అభ్యర్థి సీతారాం నాయక్‌ను ప్రజలకు పరిచయం చేసి, వీరిద్దరినీ గెలిపించి లోక్‌సభకు పంపించాలని మోదీ కోరారు. ఈ సభలో బీజేపీ ఎంపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు తృటిలో తప్పిన పెను ప్రమాదం

## ముందే హెచ్చరించిన 'వార్త'

*గూడూరు, మే 8, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ మోడివారిన చెట్టు విరిగి పడిన సంఘటన ఆ ప్రాంత వాసులను ఆందోళనకు గురిచేసింది. పట్టపగలే గాలివాన రావడంతో భారీ చెట్టు ఒక్క సారిగా నిలువునా విరిగి పడడంతో అధృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో అటుగా వెళుతున్న ఓ ద్విచక్రవాహనానికి చెట్టు కొన కొమ్మలు తగలడంతో ఆ వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలోని పాకాలవాగు వైపు వెళ్లే ప్రధాన రహదారికి పక్కనే ఉన్న రెండు పెద్ద చెట్లు రెండేళ్ల క్రితమే పూర్తిగా ఎండిపోయే ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ గాలివానకు కూలి ఎలాంటి ప్రమాదాన్ని తెచ్చిపెడతాయోన్న భయాందోళనలను ఆ ప్రాంతవాసులు పలు సందర్భాల్లో వెలుబుచ్చారు. ఆ చెట్ల కిందనే విద్యుత్ లైన్లు కూడా ఉండడం మరింత ఆందోళన కలిగించే విధంగా మారింది. ఈ విషయంలో ఆర్అండ్‌బి, విద్యుత్ అధికారులను కూడా స్థానికులు అప్రమత్తం చేసినప్పటికీ ఈ రెండు శాఖల వారు అంతగా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధృష్ణవశాత్తు జరిగిన సంఘటన వల్ల ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లనప్పటికీ అదే రోడ్డుపై రద్దీ ఉన్నప్పుడు జరిగితే ఎలాంటి పెను ప్రమాదం జరిగి ఉండేదో ఊహించడానికే ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంది.



గత ఆగస్టు 30న 'వార్త' కూడా ఎండిన చెట్ల ద్వారా రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదం గురించి హెచ్చరించింది. ఆ తర్వాత అలాగే ఎవరు పట్టించుకోకుండ ఉన్న ఆ చెట్లలో ఒకటి మంగళవారం కూలిపోగా రెండో దాని ద్వారా కూడా ప్రమాదం ఉండొద్దనే ఆలోచనతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, విద్యుత్ సిబ్బంది, ఆ ప్రాంత వాసులు రెండవ చెట్టును కూడా కూల్చి వేసారు. రెండింటిని అక్కడి నుండి తొలిగించి రహదారి క్లియర్ చేసారు. ధ్వంసమైన విద్యుత్ లైన్‌ను సరి చేసి సరఫరాను పునరుద్దరించారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆర్అండ్‌బి అధికారులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలని ప్రజలు కోరుతున్నారు. ఆ శాఖ ప్రధాన రహదారుల వెంట ఇలా ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి వాటిని వెంటనే తొలిగించే దిశగా చర్యలు చేపట్టి ఈ వర్షాకాలంలో ప్రజలకు నష్టం జరగకుండా చూడాలని కోరుతున్నారు. అదేవిధంగా మూల మలుపులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా పెరిగి ఉన్న పొదలను కూడా తొలిగించాలని కోరుతున్నారు.

# ఈ సమస్యల వైపు...ఏదీ నేతల చూపు..!

మొదటిపేజి తరువాయి

ప్రధాన సమస్యలు మాత్రం దశాబ్దాల తరబడిగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయి. ఎన్నికల వేళ ఓట్ల కోసం వచ్చే రాజకీయ నేతల నోటి వరకు కూడా రాని ఈ సమస్యలు ఎప్పటికప్పుడు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆయా పార్టీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఊదరగొట్టడం తప్ప స్థానిక సమస్యల గురించి నేతలు మాట్లాడకపోవడం...అవసరమైన హామీలు ఇవ్వకపోవడం ప్రతి ఎన్నికల్లో చూస్తున్నదే...ఇప్పుడు కూడా జరుగుతున్నది అదే..! గ్రామాలలో అంతర్గత అభివృద్ధి మాట అలా ఉంచితే అప్పుడో ఇప్పుడో స్థానిక నాయకత్వం ఇక్కడి ప్రధాన సమస్యలపై పెద్ద బాబుల ధృష్టికి తీసుకువెళ్లినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి చందంగానే ఉంటున్నది. ఈ క్రమంలో ఒకప్పుడు తాలూకా స్థాయి హోదాలో కొనసాగిన గూడూరు ప్రాంత ప్రజల ప్రధాన సమస్యలను దూరం చేసి పనుల పరిష్కారం దిశగా వాటిని మరోమారు నేతల ముందు ఉంచే ప్రయత్నం 'వార్త' చేస్తున్నది. ఓట్ల కొరకు వచ్చే నేతలను ప్రజలు కూడా తమ వంతుగా వీటిపై ప్రశ్నిస్తే ఇందులో ఏ ఒక్కటి అమలులోకి వచ్చినా బహుళ ప్రజానీకానికి లాభం చేకూరే అవకాశం లేకపోలేదు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరు దాని చుట్టు పక్కల ప్రాంతాలన్నీ పూర్తిగా వ్యవసాయాధారిత గ్రామాలుగానే ఉన్నాయి. తమ ఉత్పత్తులను విక్రయించడానికి దూరం ప్రాంతంలో ఉన్న మార్కెట్లకు వెళ్లేందుకు రైతులు అనేక వ్యవప్రయాసలను అనుభవిస్తున్న పరిస్థితుల్లో గూడూరులో మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత నలభై యేళ్లుగా అందరి ముందు ఉన్న విషయం తెలిసిందే. ఒక దశలో ఇక్కడ మార్కెట్ సబ్‌యార్డు ఏర్పాటు చేసినా కొంతలో కొంత ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరుగుతుందన్న మాట స్థానిక నాయకులు కూడా గత కొంత కాలంగా వినిపిస్తున్న డిమాండ్. దీనికి తోడు మరికొన్న ప్రధాన సమస్యలు ఇక్కడ నెరవేరాల్సి ఉంది.



మార్కెట్‌యార్డుపై మౌనం:

గూడూరులో మార్కెట్ యార్డు ఏర్పాటు వ్యవహారం అందని ద్రాక్షగానే ఉంటున్నది. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో రైతులు పెద్ద మొత్తంలో వరి, మిర్చి, ప్రత్తి, మక్కజొన్న ప్రతియేటా సాగు చేస్తుంటారు. ఎటొచ్చి తమ పంటలను విక్రయించే దగ్గరే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ దిశగా ప్రాథమిక దశలో కొంత ప్రయత్నం కూడా జరిగినట్లు తెలిసింది. అయితే పెద్దలెవరూ దీనిపై ధృష్టి సారించకపోవడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగకుండా ఉండిపోయింది. స్థానికంగా నెక్కొండ మార్కెట్‌కు చెందిన ఓ పెద్ద గిడ్డంగి కూడా అందుబాటులోఉంది.. ఓట్లు వేస్తున్నారు..ఎవరో ఒకరు గెలుస్తున్నారు..కథ కంచికి వెళుతోంది.

జాడలేని ఫైర్‌స్టేషన్:

చుట్టు అడవులు విస్తరించి ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఇంతకాలం ఓ కలగానే మిగిలిపోయింది. నాటి ఓంకార్ కాలం నుండి ఈ డిమాండ్ ప్రజల నోళ్లలో మెదులుతూనే ఉంది. అయినా ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడు లేడు. ప్రతి వేసవిలో ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం తరచుగా జరగుతున్నదే. ఇటు గూడూరుతో పాటు అటు కొత్తగూడ, గంగారం ప్రాంతాల్లో ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే అటు నర్సంపేట, ఇటు మానుకోట పట్టణాల నుండి ఫైర్‌ఇంజన్ వస్తేనే మంటలను ఆర్పే పరిస్థితి ఉంది. ఫైరింజన్ వచ్చే సరికే ఇళ్లు, ఆస్తులు, పంటలు కాలి బూడిదైన సంఘటనలు ఈ ముప్పయ్యేళ్లలో అనేకం ఉన్నాయి. గూడూరు ప్రస్తుతం జాతీయ రహదారి సౌకర్యం కూడా కలిగి ఉంది. అయినా నేతల ధృష్టి ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు దిశగా మాత్రం ఉండడంలేదు. స్థానిక నేతలు, ప్రజలు ఈసారైనా ఎన్నికల కానుకగా ఈ వరం పొందే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

ఆరోగ్య సేవలపై శీతకన్ను:

గూడూరులో ఏజెన్సీ ప్రాంతానికి పెద్దదిక్కుగా ఉన్న సిహెచ్‌సిలో వైద్య సేవల విస్తరణ గురించి ప్రయతి ్నంచే నేతలు కరవయ్యారు. పేరుకు మాత్రం విశాలమైన అతి పెద్ద భవన సముదాయం ఉన్నప్పటికీ నిర్వహణ వషయంలో వెనకబడే ఉందని చెప్పడంలో సందేహమేమీ లేదు. ఎపడమిక్ సీజన్ వచ్చిందంటే బెడ్‌కు ఇద్దరు ముగ్గురిని పెట్టి చికిత్స అందించాల్సిన పరిస్థితిని ప్రతి సారి ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పెద్దాసుపత్రి కదా అన్ని దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ఇక్కడ చికిత్స మాటేమోగాని రెఫరల్ కేసులే ఎక్కువగా ఉంటున్నాయని ఆరోపిస్తున్నారు. దీనంతటి కారణం వైద్యులు, సిబ్బంది, సౌకర్యాల కొరత అనే సమాధానమే వస్తున్నదంటున్నారు. ఇలా ఎన్నో సమస్యలకు నిలయంగా ఉన్న పెద్దాసుపత్రిని అభివృద్ధి చేసుకునేందుకు ఇప్పటికైనా పెద్దలు మందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధికి నోచని పాకాలవాగు వంతెన:

పట్టణ సమీపంలోని పాకాల వాగుపై నలభైయేళ్ల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెన ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఆ దిశగా ప్రతిపాదించే పరిస్థితే రావడం లేదు. అప్పట్లో ఉన్న ఆర్థిక వనరులు, అవకాశాల ఆధారంగా వాగుపై లోలెవల్ వంతెన నిర్మించి అటు నెక్కొండ, ఇటు కేసముద్రం పట్టణాలకు వెళ్లేందుకు మార్గం సుగమం చేసారు. మండలానికి చెందిన పలు గ్రామాలు కూడా ఈ రెండు మార్గాల్లో ఉన్న విషయం తెలిసిందే. వంతెన ఎత్తులేని కారణంగా ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు వాగు వంతెనపై నుండి పొంగి ప్రవహిస్తుండడంతో రోజుల తరబడి ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడం, అవతలి గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోవడం ఇబ్బందికరంగా మారిపోయింది. ప్రధానంగా వైద్య సహాయం విషయంలో కూడా ఈ పరిస్థితి ఆటంకంగా మారుతున్నది. రెండు వైపులా ఇప్పటికైనా ఇక్కడ లోలెవల్ వంతెన కాకుండా హై లెవల్ వంతెన నిర్మాణానికి సత్వర ప్రతిపాదన అవసరమంటున్న ప్రజలు నేతలు ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నారు.

ఇంకా ఇవి కూడా:

గూడూరు చుట్టు ఉన్న చెరువుల్లోకి రబీ సీజన్‌లో నీళ్ల నింపేందుకు అవసరమైన వనరులే కరవయ్యాయి. తలాపునే ్న పాకాల వాగు ఉన్నా ఆ నీటిని చెరువుల్లోకి మళ్లించుకునే అవకాశమే లేకుండా పోయింది. మండలంలోని మచ్చర్ల సమీపంలో ఉన్న గండిచెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి చుట్టు ఉన్న చెరువులకు, కుంటలకు నీరందించే ప్రణాళిక నలభైయేళ్లుగా ఆలోచనకే పరిమితమై ఉంది. స్థానికంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు డిమాండ్ డిమాండ్‌గానే ఉండిపోతున్నది. ఇలాంటి ఇంకా ఎన్నో సమస్యల పరిష్కారం దిశగా నేతలు తమ నోళ్లు విప్పాల్సిన అవసరం ఉందని, హామీల ద్వారా వాటిని అమలు చేయాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ద సార్లదే ఆలస్యం మరి!




# దుర్గమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

*గూడూరు, మే 8, ప్రభాతవార్త*



మండలంలోని గాజులగట్టు శివారు హరిశ్చంద్రు తండాలోని దుర్గమ్మ గుడిని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సందర్శించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తండాలో నూతనంగా నిర్మించిన గుడి వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఆహ్వానం పలకడంతో ఆయన గుడికి వెళ్లారు. అమ్మవారిని దర్శించుకొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, బీరం శ్రీపాల్‌రెడ్డి తదితరులు ఉనా ్నరు.

# మహిళకు నేత్ర అసోసియేషన్ ఆర్థికసాయం

*గూడూరు, మే 8, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పొడుగు సోమక్క గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతుండగా ఆమెకు చికిత్స నిమిత్తం అక్కడి నేత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు బుధవారం సోమక్క ఇంటికి వెళ్లిన అసోసియేషన్ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఆమెకు అందజేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన ప్రతినిధి బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఆపదలో ఉన్నవారికెవరికైనా తమ అసోసిసేయషన్ అవసరమైన సాయమ ందిస్తుందన్నారు. విద్య, వైద్యం కొరకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కునే వారికి నేత్ర అసోసియేషన్ అండగా నిలుస్తుందని, వారికి ఆర్థిక తోడ్పాటునందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను, మెరెడ్డి సుమన్, బత్తుల రామన్న, ఎం ప్రశాంత్, డి కుమారస్వామి, పి ఏకాచారి, హరికృష్ణ, ఎం సురేష్, ఎండి అలీ, డి మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొనా ్నరు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు

*కేసముద్రం, మే 8, ప్రభాతవార్త*

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న మగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.27500లు విలువ గల కేజి గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని కేసముద్రం ఎస్ఐ వంశీధర్ తెలిపారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన చీదురు హరీష్, నాగవెల్లి వెంకట ప్రసాద్, బేతమల్ల మనోహర్‌లు మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో కనిపించగా వారిని సోదా చేయగా వారి వద్ద గంజాయి దొరికినట్లు ఎస్ఐ తెలిపారు.

## విరిగిపడ్డ చెట్లను తొలగించిన పంచాయితీ సిబ్బంది

మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త



మహాముత్తారం గ్రామపంచాయితీ పరిధిలో మంగళవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు పడిపోయిన పెద్దచెట్లను ప్రైవేట్ లేబర్ మరియు గ్రామపంచాయితీ సిబ్బంది తో పంచాయితీ కార్యదర్శి వేణు ఆధ్వర్యంలో తొలగింపజేపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి

చిట్యాల, మే 8, ప్రభాతవార్త



విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి చెందిన ఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలీలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆరెపల్లి నర్సయ్య దుక్కిటేద్దు బుధవారం ఉదయం మేతకు వెళ్లింది. మంగళవారం రాత్రి గాలి వానతో కురిసిన వర్షానికి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద 11 కెవి విద్యుత్ వైర్లు తెగిపడడంతో అటుగా వెళ్ళిన దుక్కిటేద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ఎద్దు విలువ రూ. 70 వేలు ఉంటుందని తనకు తనకు నష్టపరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ఆరేపల్లి నరసయ్య విలపిస్తూ విలపిస్తూ వేడుకున్నారు.

## భూపాలపల్లి రూరల్ గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**-ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్**

**-భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్**

భూపాలపల్లి రూరల్, మే 8, ప్రభాతవార్త

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బిఎస్ఎఫ్ బలగాలతో కలిసి గొర్లవీడు, కొంపల్లి గ్రామాలలో సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం పనిచేస్తారని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సుధాకర్, ప్రసాద్ మరియు బిఎస్ఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులు పాల్గొన్నారు.




## గణప సముద్రంలో పడి మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ**

గణపురం, మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మామిండ్ల లీలా మతి స్థిమితం కోల్పోయి బుధవారం మండల కేంద్రంలోని గణపసముద్రం నరస్సులో మునిగి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ఎస్ఐ మచ్చా సాంబమూర్తి కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల లీల (56) మృతదేహం బుధవారం స్థానిక గణప సముద్రం చెరువులో తేలియాడుతుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీయడం జరిగిందని పూర్తి విచారణ చేపట్టగా మృతురాలు కొద్ది రోజులుగా మతిస్థిమితం కోల్పోగా... చికిత్స పొందుతున్నట్లు తెలిసిందనీ ఆయన తెలిపారు. మృతురాలి భర్త మామిండ్ల మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మచ్చా సాంబమూర్తి తెలిపారు. మృతురాలు లీలకు ఒక కుమారుడు కూతురు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-స్వీప్ నోడల్ అధికారి ఎల్.విజయలక్ష్మి**

గణపురం, మే 8, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి ఎల్.విజయ లక్ష్మి, అన్నారు. ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకోని స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా బుధవారం గణపురం మండల కేంద్రంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఓటింగ్ శాతం పెంచేందుకు గాను గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ గ్రామాల్లో అంగన్వాడీ, ఆషా, ఏఎన్ఎం ఎస్హెచ్ జి గ్రూప్ సభ్యులు పంచాయితీ కార్యదర్శులతో ఓటర్ల అవగాహన సదస్సు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్, డిప్యూటి తహశీల్దార్ ఏపిఎం, ఐకెపి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఫలితాల్లో 44వ ర్యాంకు సాధించిన గుంటూరుపల్లి వాసి అజయ్ కుమార్

**-అభినందించిన గ్రామస్తులు**

చిట్యాల, మే 8, ప్రభాతవార్త



సివిల్స్ ఫలితాలలో మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మన్నెం అజయ్ కుమార్ ఆల్ ఇండియా 44వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. గ్రామానికి చెందిన మన్నెం భూలక్ష్మి వాసు దంపతుల కుమారుడు అజయ్ కుమార్ ప్రాథమిక విద్యను మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో పూర్తి చేశాడు. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూల్ లో పూర్తి చేశాడు. శంషాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ పూర్తి చేసి ఢిల్లీలో ఎంటెక్ చదువుతూ సివిల్స్ కు ప్రిపేర్ అయినట్లు చెప్పారు. ఫస్ట్ అటెంప్ట్ లోనే ఐఎఫ్ఎస్ లో ఆల్ ఇండియా 44వ ర్యాంక్ సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో ఉద్యోగం సాధించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు తెలిపారు. సివిల్ సర్వీసులో ర్యాంకు సాధించిన అజయ్ కుమార్ గ్రామస్తులు అభినందించారు. అయితే ఇదే గ్రామానికి చెందిన శాఖమూరి సాయి అశ్రిత్ సివిల్స్ లో ర్యాంకు సాధించి ఉత్తర ప్రదేశ్ వారణాశి కలెక్టర్ గా పనిచేయడం గమనార్హం.



# కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య యత్నం

**-కాపాడిన పోలీసులు**

కాళేశ్వరం, మే 8, ప్రభాతవార్త



కాళేశ్వరం గోదావరి వద్ద మహారాష్ట్ర శిరోంచ తాలుక పోచంపల్లికి చెందిన రామక్క అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగ స్థానికులు గమనించి కాళేశ్వరం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్సై భవాని సేన్ వారి సిబ్బంది తో వెళ్ళి అపస్మారక స్థితిలో ఉన్న మహిళను 108 వాహనం లో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్, డీసీపీయూ సేవలపై పట్టణ వాసులకు అవగాహన

భూపాలపల్లి రూరల్, మే 8, ప్రభాతవార్త



జిల్లాలో బాలల హక్కుల రక్షణ, పరిరక్షణ కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ కళావతి జిల్లా కేంద్రంలోని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేయడం, బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడడం, అక్రమ దత్తతలు, బాలలను హింసించడం వల్ల ఎదురయ్యే చట్ట పరమైన శిక్షల గురించి వివరించారు. బాలల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టి వారిలో వస్తున్న మార్పులను గమనించాలని, బాలలు చెడు మార్గం వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాలల సమస్యలను చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి తెలిపాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కళావతి తెలిపారు.

## బిఆర్ఎస్‌కు గంట బైబై

కాళేశ్వరం, మే 8, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కాళేశ్వరం గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ పార్టీకి ఎన్నో సేవలు అందించామని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గంట రాంనారాయణ గౌడ్ పత్రిక సమావేశంలో తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆమోదించాలని కోరారు. కార్యకర్తలు స్నేహితులతో కలిసి చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకున్నానని వారు తెలిపారు.

# 10 నుంచి 'శ్వేతార్క' వసంతోత్సవాలు

**14వ తేదీ వరకు ప్రతీ రోజు ప్రత్యేక పూజలు**

**భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు**

**ఆలయ వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణశర్మ**



కాజీపేట, ప్రభాతవార్త :

హనుమకొండ జిల్లాలోని కాజీపేట పట్టణంలో గల స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయం 26వ వసంతోత్సవ వేడుకలు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఐనవోలు వెంకటేశ్వర్ల శర్మ, ఆలయ వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణ శర్మ, ఐనవోలు సాయికృష్ణశర్మ తెలిపారు. ఆ ఆలయంలో వసంతోత్సవాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఐనవోలు అనంతమల్లయ్య సిద్ధాంతి శ్వేతార్కాలయాన్ని స్థాపించి 26 ఏళ్ళు కావస్తున్న నేపథ్యంలో వసంతోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో ఈ వసంతోత్సవాలను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల విజయవంతానికి దాతలు, భక్తులు సహకరించగలరని కోరారు. 10వ తేదీన ఇక్షరసాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, సహస్ర మోదక పూజ, సాయంత్రం బ్రహ్మశ్రీ మంగళంపల్లి వేణుగోపాల శర్మచే గణపతి ఉపాదసన వల్ల కలిగే ఫలితాలు అనే అంశంపై ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. 14వ తేదీ వరకు వసంతోత్సవాలను పురస్కరించుకుని ప్రతీ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల సమాచారాన్ని భక్తులకు అందించడంలో భాగంగానే కరపత్రాలను రూపొందించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొనే భక్తులు ముందు ఆలయంలో సంప్రదించాలని కోరారు. వసంతోత్సవాల విజయవంతానికి దేవాలయంలో అంతర్లీనంగా ఉన్న ఆలయాలకు ఇంచార్జీలను నియమించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వారితో పాటు శ్వేతార్కాలయంలోని పలు ఆలయాల ఇంచార్జిలు చొక్కారపు శ్రీనివాస్, పుల్యాల అరుణ్‌రెడ్డి, రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్, ఎం.రజిత, కె.భాస్కర్, కె.కవిత, డి.సదానందం, ఆలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ సుదీర్, కార్యకర్తలు సుజాత, సీనమ్మ, సులోచన, సాయితేజ, చందు, కవిత, రాధా, జయమ్మ, అనురాధ, శ్రీనివాస్, పలువురు భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కిషన్‌రెడ్డిని కలిసిన మేకల కేదారి యాదవ్

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టిక్కెట్ కేటాయించాలని విజ్ఞప్తి**

కాజీపేట, ప్రభాతవార్త :



కాజీపేట 62వ డివిజన్‌లోని సోమిడికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మేకల కేదారి యాదవ్ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని బుధవారం హైద్రాబాద్‌లో కలుసుకున్నారు. ఈ మేరకు వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ టిక్కెట్ తనకు కేటాయించాలని కోరుతూ కిషన్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసిన వారిని గెలిపించడంలో క్రియాశీలక పాత్రను పోషించానని, ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉందని, యాదవకులస్థుల సంక్షేమం పాటుపడినానని, ఆ సంఘం చైర్మన్‌గా పనిచేశానని వివరిస్తూ పొందుపరిచిన వినతిపత్రాన్ని కిషన్‌రెడ్డికి అందించినట్లు మేకల కేదారి యాదవ్ తెలిపారు. బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్, ఎల్ఐసీ ఏజెంట్ల సమాఖ్య ప్రతినిధులు తనకు సంఘీభావం తెలుపుతూ ఇచ్చిన పత్రాలను కూడా కిషన్‌రెడ్డికి సమర్పించినట్లు తెలిపారు. తన విన్నపానికి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని తెలిపారని మేకల కేదారి యాదవ్ తెలిపారు.

## ఉద్యోగి నిజాయితీ సమయపాలన మాత్రమే గుర్తుంచుకొంటారు

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

యూనివర్శిటీ కేయూ, మే 8 ప్రభాతవార్త :

ఉద్యోగి ఉన్నతిలో నిజాయితీ, సమయపాలన, పనిపై భక్తి మాత్రమే ప్రధాన భూమిక వహిస్తాయని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల రిటైర్మెంట్ ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా హాజరై విశ్రాంత ఉద్యోగులను, ఉద్యోగులను, ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల బంధువులు, మిత్రులనుద్దేశించి వీసీ ప్రసంగించారు. ఉద్యోగ విరమణ సహజం అని, తన ఉద్యోగ సమయంలో ఉద్యోగి ప్రదర్శించిన నిజాయితీ, సమయపాలన, పనిపై భక్తి మాత్రమే తరువాతి క్రమ ఉద్యోగులు గుర్తుంచుకుంటారని అన్నారు. ఉద్యోగి తన పదవీకాలంలో తాను చేసిన మంచి పనులు, పనిపై పెట్టిన శ్రద్ధ ఇవి మాత్రమే గీటురాయిగా ఉంటాయని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం మంచి జీవన విధానం, ఆర్థిక క్రమశిక్షణ, సానుకూల వాతావరణం ఏర్పాటు చేసుకోవడం ద్వారా తదుపరి జీవితాన్ని కొనసాగించవచ్చునన్నారు. హోదాతో సంబంధం లేకుండా ఉద్యోగ విరమణ చెందినా ప్రతీ ఉద్యోగి తమ తమ విభాగంలో సెక్షన్‌లో కార్యాలయంలో తమదంటూ ఒక ప్రత్యేకమైన ముద్రను వేశారని కొనియాడారు. వీరిలో మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, బోధనా సిబ్బంది, చరిత్ర విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య కె.విజయబాబు, గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ టి.సుమతి ఉమా మహేశ్వరి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్య కె.రాజిరెడ్డి, తెలుగు విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య బన్న ఐలయ్య, బోధనేతర సిబ్బందిలో పరిక్షల విభాగ సూపరింటెండెంట్ ఆర్.అరుణకుమారి, డీన్ ఆఫీస్‌లో ఆఫీస్ సబార్డినేట్ ఎస్.మనోహర్‌రావు, సెక్యూరిటీ గార్డ్ మహమ్మద్ జమాల్‌పాషా, లాబరేటరీ అటెండెంట్ ఎన్.సాయిలు లను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొనగా ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకలుగా వ్యవహరించారు.



## ఆపద్బాంధవులుగా నిలుస్తున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు

వరంగల్, మే 8 ప్రభాతవార్త :



జీవితంపై విరక్తిచెంది క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడే వారిపట్ల అదేవిధంగా ఇంటిని విడిచిన చిన్నారులు తప్పిపోయి రైల్వేస్టేషన్‌లలో తచ్చాడుతున్నవారిపట్ల వరంగల్ (ఆర్‌పీఎఫ్) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది వారికి ఆపద్బాంధువులుగా మారి గుండె ఆగిపోయే క్షణంలో సైతం పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడే వారిని కాపాడి హీరోలుగా నిరూపిస్తున్నారు. వరంగల్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం విషాదం అంచున్న ఉన్న 33ఏళ్ల మహిళ ఆమె ఎనిమిదినెలల పసికందును ఆర్‌పీఎఫ్ పోలీసు కానిస్టేబుళ్లు ఎం.విజయ్‌కుమార్, ఎల్.రమేష్‌లు వారి ధైర్యానికి అవధులుల లేవని నిరూపిస్తు వారి ఇద్దరిని రక్షించారు. కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న ఆ మహిళ వరంగల్ రైల్వే స్టేషన్‌లో పట్టాలపైకి దిగి ఆత్మహత్యకు పాల్పడేందుకు సిద్ధం కాగా, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు గమనించి ఆమెను రక్షించారు. వరంగల్‌కు చెందిన సదరు మహిళ అప్పటికే నాలుగు నెలల గర్భిణీ అని, ఇంటికి తిరిగి వెళ్లేందుకు నిరాకరించడంతో ఆర్‌పీఎఫ్ అధికారులు సదరు మహిళకు పిల్లల జీవితంపై విలువలపట్ల అవగాహన కల్పించి సలహాలు ఇచ్చి సఖీ కేంద్రానికి అప్పగించారు. అదేవిధంగా బుధవారం మతిస్థిమితం సరిగాలేని అభినవ్ (11) అనే బాలుడు వరంగల్ రైల్వేస్టేషన్‌లో తిరుగుతుండగా అతడిని చేరదీసి వివరాలు తెలుసుకుని అప్పగించినట్లు రైల్వేపోలీసులు తెలిపారు. ఇప్పటివరకు ముగ్గురు బాలికలు, ఆరుగురు బాలురను రక్షించి చేరదీసినట్లు తెలియచేశారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:




ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 56వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బీరన్న దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజ నిర్వహించారు. వారిలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గోలి రాజేశ్వరరావు, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, శీలం అనిల్ కుమార్, శనిగరపు సాహు, ముప్పు శ్రీనివాస్, పెండ్యాల భాస్కర్, పాక రమేష్, గోడిశాల రాజయ్య గౌడ్, గూడెల్లి నవీన్ కుమార్, కడారి సురేందర్, కోరే పున్నం, కల్లెపు రాము, వెంకటరమణ, అంబాల స్వామి, డాక్టర్ రమేష్ బాబు, శనిగరపు స్వరూప వెంకటేష్ తదితరులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో భారీ వర్షం

రాయపర్తి, ప్రభాతవార్త:-

రాయపర్తి మండల కేంద్రంలో సాయంత్రం వచ్చిన ఈదురుగాలులతో కూడిన వర్షానికి నేలపాలైనా మామిడి పంట దీనితో మామిడి పంట రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు కావున ప్రభుత్వం దీన్ని సర్వే చేయించి పరిహారం ఇవ్వగలరని రైతులు కోరుతున్నారు.



## ఏకో టూరిజం అంత అధ్వానం ..!

**-కానరాని అభివృద్ధి పనుల వ్యవహారంతో అస్తవ్యస్తం**

**-పర్యటకులు వస్తే సౌలభ్యంగా లేని వనకుటీరాలు**

**-వాహనాలు వస్తే గుంతలమయంగా మారిన రోడ్లు**

**-నిధుల లేమి ఉందని చెప్తున్న ఫారెస్టు అధికారులు**

**-కోట్లాది నిధులను కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడి**

*మేడారం, ప్రభాతవార్త :*

ఏకోటూరిజం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఎంత అధ్వానంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. దేశ విదేశాల నుంచి పర్యాటకులు అడవుల్లోని అందాలను తిలకించేందుకు వస్తున్నారు. అడవుల్లోని పచ్చని చెట్లు, ఆహ్లాదకరంగా ఉండే పక్షికిలయిళ్ళు, దామెరవాయిలోని చొరగుండాయిగుట్టలో రాతియుగం నాటి రాతిగుహలు ఎంత అద్భుతంగా ఉంటాయి. వాహనాలలో వచ్చి చేరుకుని తాడ్వాయిలోని అడవిశాఖ ఏర్పాటు చేసిన వన కుటీరాలను సందర్శిస్తున్నారు. ఇవి పర్యాటకులకు సౌకర్యంగా లేకపోవడంతో బయటకు వెళ్ళి హరితహోటల్‌లో బస చేస్తున్నారు. అవే



సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తే పర్యాటకులు ఇక్కడికి వచ్చి విశ్రాంతి తీసుకునే వాళ్ళని పలువురు అంటున్నారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకుండా ఉంటున్నారు. హైదరాబాద్ నుంచి వాహనాలలో ఇక్కడికి వస్తే వాహనాలు లోపలికి వచ్చేందుకు రోడ్డు సౌకర్యం కూడా సరిగ్గా లేదు. గెస్ట్‌హౌస్‌కు వచ్చే రోడ్డు గుంతలు పడి వాహనాలు వెళ్ళలేని విధంగా మారింది.

-అభివృద్ధి లేని చొరగొండాయి గుట్ట రోడ్డు

పర్యాటకులు చొరగొండాయిగుట్టను సందర్శించేందుకు రోడ్డు మరమ్మత్తులు చేయలేదు. రెండు సంవత్సరాల కాలంగా పనులు నిలిచిపోయాయి. గతంలో 200ల మీటర్ల వరకే బీటీ రోడ్డు మంజూరైతే కంకర పోసి పనులు నిలిపివేశారు. ఆ కాంట్రాక్టర్ కూడా సగం వరకే పనులు చేసి సంబంధిత శాఖ వద్దనే నిధులు లేవని తెలిపారు. ఇప్పటి వరకు నిధులు విడుదల కాని, మంజూరు కాని చేయకపోవడం జరిగింది. పర్యాటకులు




వెళ్ళేందుకు సరైన రోడ్డు లేదు. గుట్ట అభివృద్ధికి చర్యలు చేపట్టడం లేదంటున్నారు. గుట్టలోని ఆదిమానవుల నివాసం యోగ్యంగా ఉంటున్నటువంటి రాతిగుహలను తిలకించుటకు పర్యాటకులు వెళ్ళడం లేదు. అక్కడికి వెళ్ళి రోడ్డు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతూ తిరిగి వెళ్తున్నారు.

-కేంద్రం ద్వారా పర్యాటక ప్రాంతాలకు నిధులు ఇచ్చారనే సమాచారం

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెలుస్తుంది. మేడారం జాతరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వచ్చిన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సంబంధిత శాఖ ద్వారా పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిధుల మంజూరుకు కాలయాపన జరుగుతుందని అంటున్నారు. పర్యాటక ప్రాంతాలైన లక్నవరం, రామప్ప, చొరగుండాయిగుట్ట, భోగత జలపాతం, మేడారం ఏరియా, తాడ్వాయిలోని అటవీ శాఖ వనకుటీరాలు పనులకు నిధులు తొందరగా వెచ్చించినట్లు అయితే పనులు చేపట్టేందుకు వీలు కలుగుతుందని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు మాత్రం ఏజెన్సీకు వస్తే ఇబ్బందులు పడుతున్నారు.




## పట్టుదలతో సాధన చేసి క్రీడల్లో రాణించాలి

**విద్యార్థులు ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి**

**క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం కలుగుతుంది**

**జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్**



*ములుగు, మే 8, ప్రభాతవార్త :*

పట్టుదలతో సాధన చేసి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్ అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కోచింగ్ ఇస్తున్నారు. కాగా ములుగు జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో బుధవారం క్రికెట్ క్రీడాకారులను నెట్ ప్రాక్టీసు ఏర్పాటు చేయగా బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతీది స్పోర్టివ్ గా తీసుకోవాలని ఆయన సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. పట్టుదలతో ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని ఆయన తెలిపారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరు రోజుకు కనీసం గంట సేపైన ఏదో ఒక ఆట ఆడాలని ఆయన పేర్కొన్నారు. పిల్లలకైనా, పెద్దలకైనా క్రీడలతో మానసికోల్లాసం కలిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన వివరించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్‌లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రలోభాలకు రాజకీయ ఒత్తిళ్లకు లొంగవద్దు**

**స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ఓటు వేయాలి**

**టిపాస్ ఉమ్మడి జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి**

*ములుగు, మే 8, ప్రభాతవార్త :*

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు చేసే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాపూరిత వాతావరణంలో కుల మతాలకు అతీతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎవరైతే దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతారో, ఎవరైతే దేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలుపుతారో, ఎవరైతే మన దేశం ఆత్మగౌరవం కాపాడుతారో, ఎవరైతే పార్టీ ఫిరాయింపులను తొక్కట్టు పెట్టరో, ఎవరైతే మన దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారో వారికే మనం ఓటు వేయాలని ఆయన తెలిపారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ఎంతో పవర్‌ఫుల్ అని, దీని ద్వారా మంచి దేశంలో మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటేనే సమర్థులైన నాయకులను ఎన్నుకోగలుగుతామని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఓటు వినియోగం పట్ల అవగాహన రోజు రోజుకు పెరుగుతుందని తెలిపారు. ప్రజల తలరాత మార్చే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉందని, అది గుర్తెరిగి ప్రజలు ఓటును విధిగా వేయాలని అన్నారు. ప్రజల కోసం, ప్రగతి కోసం పాటుపడే నాయకులను



ఎన్నుకొని దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపే పార్టీలకే పట్టం కట్టాలని మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిపాస్ ములుగు జిల్లా అధ్యక్షులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శేఖర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జనసభలో ప్రధాని మోడీని సన్మానించిన కార్పొరేటర్

*పోచమ్మ మైదాన్, మే 08 ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రధాని నరేంద్ర మోడీని సన్మానించారు. బుధవారం ఓరుగల్లు నగరంలో జరిగిన బిజెపి ఓరుగల్లు జనసభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీని నవీన్ ప్రత్యేకంగా తయారు చేయించిన కాషాయ కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అగ్ర నాయకులు, జిల్లాల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఓటు చైతన్యాన్ని చాటాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, మే8 - ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు చైతన్యాన్ని చాటేలా ప్రతి మహిళా తన ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఓటు అవగాహన, చైతన్య కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ వారి ఓటుహక్కును విజ్ఞతతో వినియోగించుకోవాలన్నారు. సమర్థ లైనవారికి వేసే ఓటు మెరుగైన సమాజ నిర్మాణా నికి కారణమవుతుందన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్‌రోజు మే 13ను సెలవుదినం ప్రకటించినట్లు తెలిపారు. ఆ రోజున తప్పనిసరిగా ఓటు వేయడంతో పాటు ఇతరులు ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో భాగంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ చూపిన ఎం.రాజేశ్వరి, అఖిల, శృతి, నాగలక్ష్మి, పుష్పలత, కావ్య ఉమ, రజిత, ఉపారాణి, కావ్యలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, ఇంటర్మీ డియట్ జిల్లా అధికారి సులోచనరాణి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, ఎస్సీ అభివృద్ధి అధి కారి అనసూయ, సంక్షేమాధికారి విజేత, జిల్లా మండల సమాఖ్య, మెప్మా మహిళలు, ఐసీడీఎస్, ఐడీఓసీ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**- అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి : కలెక్టర్**

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఎంపీవోలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ కార్యదర్శులతో కలెక్టరేట్‌లో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వాష్‌రూంలు, రన్నింగ్ వాటర్, షామియానాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్‌శాఖ సిద్ధం

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్

*మహబూబాబాద్,మే8,(ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించుటకు పోలీస్‌శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుండి బ్యాలెట్‌బాక్సులు, సంరక్షణ, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్‌ల నిర్వహణకు ఆటంకాలు లేకుండా పోలీస్ సిబ్బందని నియమించాలన్నారు. ఓటింగ్‌కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో రౌడీలు, పాత నేరస్థులను గుర్తించి తహశీల్దారు ఎదుట వారిని బైండోవర్ చేయాలన్నారు. నిత్యం వారి కదలికలపై దృష్టి సారించాలన్నారు. స్థానిక సిఐలు, ఎస్సైలు తదితర గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్‌శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య,ట్రైనీ ఐపిఎస్ పందరి చేతన్, డిఎస్పి తిరుపతిరావు, ఏఆర్ డిఎస్పి విజయ్ ప్రతాప్, సిఐలు, ఎస్సైలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల మేరేకే ఈవీఎంల కమిషనింగ్

## -కేంద్ర ఎన్నికల ప్రత్యేక అధికారి నవీన్ విద్ది
## - అదనపు కలెక్టర్ సంధ్యారానితో కలిసి ఈవీఎంల కమిషనింగ్ పరిశీలన

*వరంగల్ కలెక్టరేట్, మే 8, (ప్రభాతవార్త:*



ఎన్నికల నిబంధనల మేరకే ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించినట్లు ప్రత్యేక అధికారి నవీన్ విద్ది పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గల ఈవీఎంల కమిషనింగ్‌ల పరిశీలన నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయన బుధవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గోదాములలో ఉన్న వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కమిషనింగ్ సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను పాటించిన తీరును, లాక్‌బుక్ రిజిస్టర్, డిఫెక్టివ్ ఈవీఎంల ధ్రువీకరన, సింబల్ యూనిట్ రిజిస్టర్, సీల్ రిజిస్టర్, తదితర రిజిస్టర్‌లను పరిశీలించి, స్ట్రాంగ్ రూమ్ నిబంధన మేరకు చేపడుతున్న భద్రతలను కూడా ఆయన ఈ సందర్భంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గోదాములలో హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్, ప్రక్రియను, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు మహ్మద్ ఇక్బాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం 10వ తేదీ వరకు పొడిగింపు
## ములుగు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

*ములుగు, మే 8, (ప్రభాతవార్త :*



ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ములుగు అసెంబ్లీ నియోజకవర్గం సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి. శ్రీజలతో కలిసి బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చే సిబ్బందికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో డైస్ వర్క్, స్టేటుటరి పేపర్స్, నాన్ స్టాటుటరీ, బస్ ల మూమెంట్, పార్కింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఫుడ్ అరెంజ్‌మెంట్స్, శామియానా, ఏ,బి సెక్రికేషన్, కేంద్రం వద్ద సిబ్బందికి అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గ సెగ్మెంట్స్‌లో రూట్ అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎం లోడింగ్ కు కేటాయించిన సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అన్నారు. ములుగు జిల్లాలో పోలింగ్ శాతం అధికంగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కాగా పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1831 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారని తెలిపారు.

# వర్షాకాలం టు వర్షాకాలం రిపీట్!

## -తుంగలో కలిసిపోయిన రహదారి
## -పరకాలలో ఓ లోతట్టు ప్రాంత కథ!
## -ఈ వ్యధకు 20ఏండ్లు

*పరకాల-(ప్రభాతవార్త:*



పరకాల పురపాలక సంఘం పరిధిలోని ఒక లోతట్టు ప్రాంత కథ.గత 20 సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తునే ఉన్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ లోతట్టు ప్రాంతంలో ఏడు నెలల పాటు మడుగు ఏర్పడుతుంది.డ్రైనేజ్ వ్యవస్థ అసంపూర్తిగా ఉండడంతో కుళ్ళు నీరంతా ఆ మడుగులోకి చేరుతుంది.దాంతో దుర్గంధం,దోమల బీభత్సం షరా మామూలే.దీనికితోడు నాలుగు అడుగుల నీరు ఇండ్ల చుట్టూరా వ్యాపిస్తుంది.రాత్రివేళ ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే పాముల బెడద.రాత్రిపూట అత్యవసర పనులు చేసుకోవడానికి వీలు లేని దుస్థితి దాపురిస్తుంది.ఏడు నెలల పాటు బురదలో మగ్గిన ఆ ప్రాంత వాసులకు వేసవి వచ్చిందంటే బురద ఎండి పోతుంది. అంత వరకు బాగానే ఉంటుంది. అయితే ఆ బురదలో పెరిగిన తుంగ రహదారిని మూసి వేస్తుంది. రహదారి సౌకర్యం కల్పించాలని ఆ తుంగను తొలగించాలని గత 20 ఏండ్లుగా పురపాలకులకు మొర పెట్టుకుంటున్నా సిగునగ లేకుండా వ్యవహరించడం తప్ప ఏ ఒక్క పని చేయరు.గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే పదవి చేపట్టిన బిఆర్ఎస్ నేత ఆ ప్రాంతంపై సమస్య తెలిపినా పట్టించుకోకపోవడం గమనార్హం.స్థానిక కౌన్సిలర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మీరేమైనా నాకు ఓట్లు వేశారా?పనులు చేయడానికి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం వారి పాలన తీరును సాక్షాత్కరిస్తోంది.ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పే అధికారులకు,ఏకగ్రీవం చేయడం ఓటు హక్కును హరించడం కాదా అని పరకాల పురపాలక సంఘంలో ఏకగ్రీవ కౌన్సిలర్‌ల తీరును నిరసిస్తున్నారు.భవిష్యత్తులో అలాంటి అవకాశం లేకుండా చూడాలని ఓటర్లు కోరుతున్నారు.

# వరంగల్ మార్కెట్‌కు 6 రోజుల వరుస సెలవులు

*వరంగల్ కలెక్టరేట్, మే 8, (ప్రభాతవార్త:*




ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 10(శుక్రవారం) నుంచి 15(బుధవారం) వరకు 6 రోజుల సెలవులు ఇస్తున్నట్లు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఉన్నత శ్రేణి కార్యదర్శిగా గుగులోతు రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. తిరిగి మార్కెట్ 16(గురువారం)న ప్రారంభం కానుంది. కావున రైతులు విషయాన్ని గమనించి మార్కెట్‌కు సరుకులు తీసుకొని రావద్దని కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ల గడువు ఈ నెల 10 వరకు పొడగింపు

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య

*వరంగల్ కలెక్టరేట్, మే 8, (ప్రభాతవార్త:*

పోస్టల్ బ్యాలెట్ల గడుపును ఈ నెల 10 వరకు పెంచుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో జారీ చేసిన 12,710 పోస్టల్ బ్యాలెట్లలో ఇప్పటికి 9,544 బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటర్ల ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 10లోగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా చిల్డ్రన్ యూత్ డెవలప్‌మెంట్ వేడుకలు

*పోచమ్మ మైదాన్, మే 08 (ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గం 25వ డివిజన్ పరిధిలోని సెంటినరీ ట్రినిటి బాప్టిస్ట్ చర్చివద్ద మండి బజార్, నిజాంపూర్‌లో చిల్డ్రన్ యూత్ డెవలప్‌మెంట్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విబిఎస్, చిల్డ్రన్స్ ప్రోగ్రామ్‌ను జరుపుకునే చివరి రోజు అయిన బుధవారం పిల్లలకు క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉత్సా హంగా జరిగాయి. ఇందులో భాగంగా మ్యూజికల్ చైర్స్‌లో విజేత ఎస్.కెవిన్‌కు ఏసుక్రీస్తు సేవకుడు జన్ను శ్యామ్ బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ బి.వినయ్‌కుమార్, సిటిబిసి పాస్టర్, సంఘం పెద్దలు, ప్రెసిడెంట్ జన్ను అబ్రహం, సెక్రటరీ జన్ను ఆశీర్వాదం, ట్రెజరర్ టి.వినోద్ కుమార్, సూపరిటెండెంట్ ఎం.సౌభాగ్యం, డైరెక్టర్ టి.అనురాధ, సండే పాఠశల అధ్యాపకులు జన్ను సుమియన్, జనునన రవి, జన్ను అనిల్, జన్ను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

*గూడూరు, మే 8, (ప్రభాతవార్త*

ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని గూడూరు సిఐ బాబురావు అన్నారు. సమాజానికి విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, భయపెట్టే విధంగా వ్యవహరించినా వారిని ఎట్టి పరిస్థితుల్లో పోలీసులు ఉపేక్షించబోరని అన్నారు. ఈ విధంగా వ్యవహరిస్తూ పలు కేసుల్లో ఇన్వాల్వ్ అయి కేసులు నమోదై ఉన్న ముగ్గురు వ్యక్తులపై కొత్తగా బుధవారం రౌడీ షీట్లు ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. గూడూరుకు చెందిన పెసరి శివ, పొనుగోడుకు చెందిన రఘు, తిమ్మాపురంకు చెందిన కుసుమ మల్లేష్‌లపై రౌడీ షీట్స్ తెరిచినట్లు సిఐ బాబురావు తెలిపారు.

# పిహెచ్‌సిలపై డిఎంహెచ్ఓ స్పెషల్ నజర్

## వరస సందర్శనలతో సూచనలు

*గూడూరు, మే 8, ప్రభాతవార్త*

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ తీరుపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిభాయి ప్రత్యేక దృష్టిని సారించారు. వరస సందర్శనలతో వైద్యాధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాల అమలు తీరును పరిశీలిస్తున్నారు. ప్రగతి సాధనకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. అన్ని జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, అందించిన సేవల గురించి ఎప్పటికప్పుడు కంప్యూటర్ల ద్వారా సమాచారాన్ని నిక్షిప్తం చేయడం వంటి అంశాలపై సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు రోజులు క్రితం మండలంలోని తీగలవేణి పిహెచ్‌సిని సందర్శించి డిఎంహెచ్ఓ వైద్యాధికారులను, సిబ్బందితో సమావేశంపై ప్రభుత్వ టార్గెట్లను పూర్తి చేసే దిశగా వారు చేస్తున్న ప్రయత్నాన్ని వారు నిర్వహించే రికార్డుల ద్వారా పరిశీలించారు. ప్రధానంగా ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఆ మరుసటి రోజు ప్రోగ్రాం అధికారిణి బిందుతో కలిసి మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సిని కూడా సందర్శించిన డిఎంహెచ్ఓ కళావతిభాయి పిహెచ్‌సి పరిధిలో పని చేస్తున్న ఎఎన్ఎంలు, సూపర్వైజరీ సిబ్బంది, ఆశ వర్కర్లతో సమావేశమై పలు సూచనలు జారీ చేసారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున సిబ్బంది ప్రతిరోజు ఉదయం 11 గంటల లోపే తమ



సందర్శనలు పూర్తి చేసుకొని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని కోరారు. అమలు చేస్తున్న జాతీయ కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రతి గర్భిణి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించే దిశగా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ఎక్కడ కూడా విఫలం కావద్దన్నారు. డిఎంహెచ్ఓ వెంట డిపిహెచ్ఎన్ మంగమ్మ కూడా ఆసుపత్రిని సందర్శించిన వారిలో ఉండగా వైద్యాధికారి యమునకు వైద్య సేవలకు సంబంధించి, సిబ్బంది అనుసరించాల్సిన విధానాల గురించి పలు సూచనలు చేసారు. మొత్తానికి డిఎంహెచ్ఓ నిరంతర పర్యవేక్షణ ఏజెన్సీలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఈ జంక్షన్ యమకూపం!

### -టర్నింగ్ పాయింట్లు డేంజర్
### -పాత్ వే దర్జాగా కబ్జా!
### -ప్రమాదాలకు మూలమలుపులు

*పరకాల-ప్రభాతవార్త:*

అసలే అది నియోజకవర్గం కేంద్రం. దానికితోడు అది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. దానిని జంక్షన్ చేయాలని మూడేళ్ల క్రింద మంజూరి లభించింది. అయినా ఇప్పటి వరకు ఇసుమంతా పని చేయలేదు. అది అసలే ఇరుకు రోడ్లు కూడలి. ఇది పరకాల నియోజకవర్గ కేంద్రమైన పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి. ఈ జంక్షన్ యమకూపంగా పరిణమించిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి టర్నింగ్ పాయింట్లు యమ డేంజర్. భారీ వాహనాలు ఆ మూలమలుపు తిరిగే సమయంలో అనేకసార్లు టైర్లు పంక్చర్ అయిన సందర్భాలు ఉన్నాయి. సరియైనా డ్రైవింగ్ రాని ద్విచక్ర వాహనదారులు అనేక పర్యాయాలు ఆ సెంటర్లో పడిపోయిన ఉదంతాలు ఉన్నాయి. అయితే ఇదంతా పాత్ వేలను అక్రమంగా ఆక్రమించి తోపుడు బండ్లు పెట్టుకునే వారితోనే ఆ జంక్షన్ మరింత ఇరుకుగా



మారిందని అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 6న వెల్లంపల్లి నుంచి వస్తున్న లారీ, హన్మకొండ నుంచి పరకాల వస్తున్న ఆర్టీసీ బస్సు జంక్షన్ మూలమలుపు వద్ద అతివేగంగా ఎదురు పడ్డాయి. అయితే డ్రైవర్ల అప్రమత్తతతో తృటిలో ప్రమాదం తప్పింది. దాంతో ప్రయాణికులు కుదుట పడ్డారు. పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసినట్లయితే రహదారి వెడల్పు కావడంతో పాటు వాహనదారులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అవుతాయని పలువురు కోరుతున్నారు. కాగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జంక్షన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే పరకాల సుందరీకరణ పనులకు సార్థకత ఏర్పడుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన అధికారులు

*నర్సంపేట, మే 8, ప్రభాతవారన*

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ ఆదేశాల అనుసారం ప్రకారము నర్సంపేట పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులను డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ బృందంచే తనిఖీలు చేశారు. ఈ మధ్య కరుణశ్రీ హాస్పిటల్‌లో ఒక స్త్రీకి రక్తస్రావం అవడం వలన అబార్షన్, గర్భసంచి తొలగించే ఆపరేషన్ చేయడం జరిగిందని అట్టి విషయంపై ఆరా తీయగా ఆ గర్భిణీ స్త్రీకి సంబంధించిన కేసు వివరాలను పరిశీలించి వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది మాత్రమే సేవలందించవలెనని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా అనుమతి లేని ఆసుపత్రులు నడిపినా అనుమతిలేని డాక్టర్లు వైద్యం చేసినా వారిపైన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మధ్య నర్సంపేట పట్టణంలో న్యూరోహాస్పిటల్‌ను పరిశీలించగా అందులో ఉండవలసిన డాక్టర్లు అందుబాటులో లేనందువలన వారి బదులుగా వేరే డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలుసుకొని వారి సిబ్బంది ద్వారా హాస్పిటల్ మేనేజ్మెంట్‌కు నోటీసులు ఇచ్చారు. పై ఆసుపత్రుల లోపల



వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసు కుంటామని తెలిపారు. జనని ఆసుపనరతిని తనిఖీ చేయగా ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అవసరమైన భ్రూణ హత్యలు చేసిన, అనవసర సిజేరియన్ ఆపరేషన్లు చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటి డెమో అనిల్‌కుమార్, ఎల్డీ కంప్యూటర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి నేను సైతం

### సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధికి యువకుని కృషి

*నర్సింహులపేట, మే 9, ప్రభాతవార్త*

గ్రామాభివృద్ధికి లక్షలాది రూపాయల నిధులను గత ప్రభుత్వం వెచ్చించినప్పటికీ పాలకులు మాత్రం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ గ్రామాల అభివృద్ధిపై కపటప్రేమ కనపర్చుతున్న ఈ రోజుల్లో స్వచ్ఛందంగా ఓ యువకుడు సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధికి కృషిచేస్తు పలువురి మన్న న్నలు పొందుతున్న ఈ యువకున్ని పలువురు అభినంది స్తున్నారు. వివరాల్లోకి వస్తే మండలంలోని లోక్యాతండా పరిధి పొండ్యాతండాకు చెందిన గుగులోతు రాజేందర్ వృత్తిరీత్య ఆర్ఎంపి గత ఐదు మాసాలుగా గ్రామ పరిధిలోని ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నారు. పేద ప్రజలకు ఉచితవైద్య శిభిరం ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అంది స్తున్నాడు. గ్రామంలో తన ఖర్చులతో మౌళిక వసతుల కల్పన, తాగునీటి ఎద్దడి లేకుండా చూడటం, తండాలో విద్యుత్ సౌకర్యాలపై దృష్టి పెడ్తూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడటం, పేద వారికి నిత్యవసర సరుకులు అందించడం పనులను నిర్వహిస్తు అందరి మన్ననలు పొందుతున్న రాజేందర్ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.



# ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్‌మార్చ్

### భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్

*భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త*



శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలసి గొర్లవీడు, కొంపల్లి గ్రామాల్లో భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన వీదులలో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపటం కోసం ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నరేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ప్రలోబాలకు లోంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమంలో ఎస్ఐలు సుధాకర్, ప్రసాద్, బిఎస్ఎఫ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

*మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారులు తనిఖీల్లో స్పీడును పెంచారు. ఇందులో భాగంగా బుధవారం రూరల్ సిఐ సర్వయ్య ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఇతర జిల్లాల నుండి గంజాయి రవాణా అవుతుందన్న సమచారం మేరకు తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే కోణార్క్ ట్రెన్‌లో మహబూబాబాద్ స్టేషన్ ఆగిన తర్వాత తనిఖీలు నిర్వహించగా గుర్తుతెలియని బ్యాగ్ దొరుకగడంతో దాన్ని పరిశీలించగా అందులో నల్లబెల్లం, పటిక లభ్యమైందని రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. సుమారుగా 50కిలోల నల్లబెల్లం, 10కిలోల పటిక ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు శివ, గోపి, దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగం

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10వ తేది వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఈ నెల 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానాకి ఉన్న తేదిని మే 10 వ తేది వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలట్ పొందిన ప్రతి ఒక్కరు తప్ప నిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూతులో విధులు కేటాయించిన సిబ్బంది 10వ తేది వరకు కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ఎప్పటి లాగే ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ వినియో గానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అధికారులు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై ఫోకస్ చేయాలని ఆయన పేర్కొన్నారు. విధుల నిర్వాహణలో ఉల్లంఘన జరిగితే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, యు/ఎస్ 134 ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్, విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల సంఘం ఉత్తర్వులు మేరకు యధా విధిగా విధులకు హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు.

# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్‌శాఖ సిద్ధం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

*మహబూబాబాద్,మే8,ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించుటకు పోలీస్‌శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుండి బ్యాలెట్‌బాక్సులు, సంరక్షణ, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్‌ల నిర్వహణకు ఆటంకాలు లేకుండా పోలీస్ సిబ్బందని నియమించాలన్నారు. ఓటింగ్‌కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో రౌడీలు, పాత నేరస్థులను గుర్తించి తహశీల్దారు ఎదుట వారిని బైండోవర్ చేయాలన్నారు. నిత్యం వారి కదలికలపై దృష్టి సారించాలన్నారు. స్థానిక సిఐలు, ఎస్సైలు తదితర గ్రామాల్లో ప్రజలతో



సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్‌శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య,ట్రైనీ ఐపిఎస్ పందరి చేతన్, డిఎస్పి తిరుపతిరావు, ఏఆర్ డిఎస్పి విజయ్ ప్రతాప్, సిఐలు, ఎస్సైలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల మేరేకే ఈవీఎంల కమిషనింగ్

**-కేంద్ర ఎన్నికల ప్రత్యేక అధికారి నవీన్ విద్ది**

**- అదనపు కలెక్టర్ సంధ్యారానితో కలిసి ఈవీఎంల కమిషనింగ్ పరిశీలన**

*వరంగల్ కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త:*

ఎన్నికల నిబంధనల మేరకే ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించినట్లు ప్రత్యేక అధికారి నవీన్ విద్ది పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గల ఈవీఎంల కమిషనింగ్‌ల పరిశీలన నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయన బుధవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఏనుమామూల వ్యవసాయ మార్కెట్ గోదాములలో ఉన్న వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. కమిషనింగ్ సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను పాటించిన తీరును, లాక్‌బుక్ రిజిస్టర్, డిఫెక్టీవ్ ఈవీఎంల ధ్రువీకరన, సింబల్ యూనిట్ రిజిస్టర్, సీల్ రిజిస్టర్, తదితర రిజిస్టర్‌లను పరిశీలించి, స్ట్రాంగ్



రూమ్ నిబంధన మేరకు చేపడుతున్న భద్రతలను కూడా ఆయన ఈ సందర్భంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏనుమామూల వ్యవసాయ మార్కెట్ గోదాములలో హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్, ప్రక్రియను, నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్లార్‌లు మహ్మద్ ఇక్బాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**పోస్టల్ బ్యాలెట్ వినియోగం ౧౦వ తేదీ వరకు పొడిగింపు**

**ములుగు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 8, ప్రభాతవార్త :*

ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ములుగు అసెంబ్లీ నియోజకవర్గం సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ పీఓ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి. శ్రీజలతో కలిసి ప్రబుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చే సిబ్బందికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో డైస్ వర్క్, స్టేటుటరి పేపర్స్, నాన్ స్టాటుటరీ, బస్ ల మూమెంట్, పార్కింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఫుడ్ అరెంజ్‌మెంట్స్, శామియానా, ఏ,బి సెక్రికేషన్, కేంద్రం వద్ద సిబ్బందికి అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గ సెగ్మెంట్స్‌లో రూట్



అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎం లోడింగ్ కు కేటాయించిన సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అన్నారు. ములుగు జిల్లాలో పోలింగ్ శాతం అధికంగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కాగా పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1831 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారని తెలిపారు.

# వర్షాకాలం టు వర్షాకాలం రిపీట్!

**-తుంగలో కలిసిపోయిన రహదారి**

**-పరకాలలో ఓ లోతట్టు ప్రాంత కథ!**

**-ఈ వ్యథకు 20ఏండ్లు**

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని ఒక లోతట్టు ప్రాంత కథ.గత 20 సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తునే ఉన్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ లోతట్టు ప్రాంతంలో ఏడు నెలల పాటు మడుగు ఏర్పడుతుంది.డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండడంతో కుళ్ళు నీరంతా ఆ మడుగులోకి చేరుతుంది.దాంతో దుర్గంధం,దోమల బీభత్సం షరా మామూలే.దీనికితోడు నాలుగు అడుగుల నీరు ఇండ్ల చుట్టూరా వ్యాపిస్తుంది.రాత్రివేళ ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే పాముల బెడద.రాత్రిపూట అత్యవసర పనులు చేసుకోవడానికి వీలు లేని దుస్థితి దాపురిస్తుంది.ఏడు నెలల పాటు బురదలో మగ్గిన ఆ ప్రాంత వాసులకు వేసవి వచ్చిందంటే బురద ఎండి పోతుంది. అంత వరకు బాగానే ఉంటుంది. అయితే ఆ బురదలో పెరిగిన తుంగ రహదారిని మూసి వేస్తుంది. రహదారి సౌకర్యం కల్పించాలని ఆ తుంగను తొలగించాలని గత 20 ఏండ్లుగా పురపాలకులకు మొర పెట్టుకుంటున్నా సిగునగ లేకుండా వ్యవహరించడం తప్ప ఏ ఒక్క పని చేయరు.గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే పదవి చేపట్టిన బిఆర్ఎస్ నేత ఆ ప్రాంతంపై సమస్య తెలిపినా పట్టించుకోకపోవడం గమనార్హం.స్థానిక కౌన్సిలర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మీరేమైనా నాకు ఓట్లు వేశారా?పనులు చేయడానికి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం వారి పాలన తీరును సాక్షాత్కరిస్తోంది.ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పే అధికారులకు,ఏకగ్రీవం చేయడం ఓటు హక్కును హరించడం కాదా అని పరకాల పురపాలక సంఘంలో ఏకగ్రీవ కౌన్సిలర్‌ల తీరును నిరసిస్తున్నారు.భవిష్యత్తులో అలాంటి అవకాశం లేకుండా చూడాలని ఓటర్లు కోరుతున్నారు.






## వరంగల్ మార్కెట్‌కు 6 రోజుల వరుస సెలవులు

*వరంగల్ కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త:*



ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 10(శుక్రవారం) నుంచి 15(బుధవారం) వరకు 6 రోజుల సెలవులు ఇస్తున్నట్లు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఉన్నత శ్రేణి కార్యదర్శిగా గుగులోతు రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. తిరిగి మార్కెట్ 16(గురువారం)న ప్రారంభం కానుంది. కావున రైతులు విషయాన్ని గమనించి మార్కెట్‌కు సరుకులు తీసుకొని రావద్దని కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ల గడువు ఈ నెల ౧౦ వరకు పొడగింపు

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 8, ప్రభాతవార్త:*

పోస్టల్ బ్యాలెట్ల గడువును ఈ నెల 10 వరకు పెంచుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రాశీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో జారీ చేసిన 12,710 పోస్టల్ బ్యాలెట్లలో ఇప్పటికి 9,544 బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటర్ల ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 10లోగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.

## ఘనంగా చిల్డ్రన్ యూత్ డెవలప్‌మెంట్ వేడుకలు

*పోచమ్మ మైదాన్, మే 08 ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గం 25వ డివిజన్ పరిధిలోని సెంటినరీ ట్రినిటి బాప్టిస్ట్ చర్చివద్ద మండి బజార్, నిజాంపూర్‌లో చిల్డ్రన్ యూత్ డెవలప్‌మెంట్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విబిఎస్, చిల్డ్రన్స్ ప్రోగ్రామ్‌ను జరుపుకునే చివరి రోజు అయిన బుధవారం పిల్లలకు క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉత్సా హంగా జరిగాయి. ఇందులో భాగంగా మ్యూజికల్ చైర్స్‌లో విజేత ఎన్.కెవిన్‌కు ఏసుక్రీస్తు సేవకుడు జన్ను శ్యామ్ బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ బి.వినయ్‌కుమార్, సిటిబిసి పాస్టర్, సంఘం పెద్దలు, ప్రెసిడెంట్ జన్ను అబ్రహం, సెక్రటరీ జన్ను ఆశీర్వాదం, ట్రెజరర్ టి.వినోద్ కుమార్, సూపరిటెండెంట్ ఎం.సౌభాగ్యం, డైరెక్టర్ టి.అనురాధ, సండే పాఠశల అధ్యాపకులు జన్ను సుమియన్, జనునన రవి, జన్ను అనిల్, జన్ను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

*గూడూరు, మే 8, ప్రభాతవార్త*

ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని గూడూరు సిఐ బాబురావు అన్నారు. సమాజానికి విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, భయపెట్టే విధంగా వ్యవహరించినా వారిని ఎట్టి పరిస్థితుల్లో పోలీసులు ఉపేక్షించబోరని అన్నారు. ఈ విధంగా వ్యవహరిస్తూ పలు కేసుల్లో ఇన్వాల్వ్ అయి కేసులు నమోదై ఉన్న ముగ్గురు వ్యక్తులపై కొత్తగా బుధవారం రౌడీ షీట్లు ఓపెన్ చేసినట్లు ఆయన తెలిపారు. గూడూరుకు చెందిన పెసరి శివ, పొనుగోడుకు చెందిన రఘు, తిమ్మాపురంకు చెందిన కుసుమ మల్లేష్‌లపై రౌడీ షీట్ స తెరిచినట్లు సిఐ బాబురావు తెలిపారు.

# అకాలవర్షంతో నష్టపోయిన వరి, మామిడి రైతులను ఆదుకోవాలి

## -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ.రమణ



*బచ్చన్నపేట, మే 8 ప్రభాతవార్త :*
మంగళవారం సాయంత్రం కురిసిన వర్షాలు, ఈదురుగాలులకు తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనావేయడానికి ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే కదలాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి.రమణ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో రాలిపోయిన మామిడికాయలను, పడిపోయిన మామిడిచెట్లను పరిశీలించి మామిడి రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి మామిడికాయలు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల మామిడి చెట్లు మామిడికాయలు నేలరాలిపోయాయని తెలిపారు. రైతులు పదిలక్షలపై పెట్టుబడి పెట్టి నష్టపోయారన్నారు. బలమైన ఈదురుగాలుల వల్ల అనేకచెట్లు నేలమట్టమయ్యాయని, తక్షణమే మామిడితోట రైతులను ఆదుకోవడం కోసం ఎకరాకు లక్షరూపాయలు ఆర్థికసాయం అందించాలన్నారు. అదేవిధంగా గ్రామాలలోఇండ్లపై ఉన్న రేకులు గాలిలోకి ఎగిరిపోవడం, పాత ఇండ్లు కూలిపోవడం వలన ఆస్తినష్టం జరిగిందని, ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, సరుకులు అన్నీ వర్షంపాలయ్యాయన్నారు. అనేకచోట్ల కరెంటుస్తంబాలు కూలిపోయాయని దీంతో విద్యుత్‌లేక ప్రజలు ఇబ్బం దుల పాలయ్యార న్నారు. ఆరుగలం కష్టంచేసి పండించిన వరిధాన్యం ఐకేపీ కేంద్రాల్లో పోసి ఉన్న ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని, ప్రతీ గింజకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు కదిలి తడిసి నష్టపోయిన వరిధాన్యం రాలిపోయిన మామిడికాయల పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుంచు విజేందర్, సీపీఎం రాష్ట్ర నాయకులు గబ్బెట రఘుపాల్, బుర్రి ప్రసాద్, సోమన్న, మల్లేశ్, బెల్లంకొండ వెంకటేశ్, యాదగిరి పాల్గొన్నారు.

## కొడ్వటూరు సిద్దేశ్వరుని హుండీ లెక్కింపు

*బచ్చన్నపేట, మే 8 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి హుండీ లెక్కింపగా హుండీ ఆదాయం రూ.4,32,418లు వచ్చాయని హుండీల పర్యవేక్షణ అధికారి బి.సుమతి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి

*పాలకుర్తి, మే 8 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని కిష్టాపురం తండాలో బోడ దేవాకు చెందిన దుక్కిటెద్దు పిడుగుపాటుకు మృతి చెందింది. మంగళవారం సాయంత్రం బలమైన ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి ఒక్కసారిగా పిడుగుపడడంతో ఎద్దు మృతిచెందిందని రైతు దేవా ఆవేదన వ్యక్తంచేశారు. ఎద్దువిలువ రూ.8వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# క్రీస్తుజ్యోతి కళాశాలలో టెక్నోజీల్-2024

*జనగామ టౌన్, మే 8 ప్రభాతవార్త :*
క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి ఈనెల 10వ తేదీ వరకు టెక్నోజీల్ సంబరాలు జరగనున్నాయి. ఈసందర్భంగా బుధవారం జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హెచ్‌ఆర్ మేనేజర్ సాల్మాన్ దేవవరం, రిసోర్స్ లీడర్ మోండీ హోల్డింగ్స్ పాల్గొన్నారు. గౌరవ అతిథిగా టెక్నికల్ సీనియర్ ఆర్కిటెక్చర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. కళాశాలలో మొదటి టెక్నోజీల్ 2006వ సంవత్సరంలో ప్రారంభం కాగా, అంచెలంచెలుగా తమ ఉనికిని పరిశోధనను ప్రయోగశాలలో చాటుకున్నారు. 18వసంతాలు పూర్తిచేసుకుని 2024-టెక్నోజీల్ ప్రారంభం చేసుకోవడం ఎంతో ఆనంద దాయకమని కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం టెక్నోజీల్-2024 కన్వీనర్ పి.కరుణాకర్ మాట్లాడుతూ కళాశాల నుంచి 1200మంది విద్యార్థులు, ఇతర కళాశాలల నుంచి 300మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా సుమారు 700పరిశోధన పత్రాలు, 150ప్రయోగ పరికరాలు ప్రదర్శనకు ఎంపికయ్యాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో ఉన్న పరిశోధనా సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి పరిశోధన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, పాల్గొన్న ప్రతీ విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు.



టెక్నోజీల్ కార్యక్రమానికి ముఖ్య అతిథి సాల్మాన్ దేవవరం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు పరిశోధనా పరిజ్ఞానం, దానిని ప్రదర్శించి వివరించగలిగిన సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు. గౌరవ అతిథి సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ విద్యార్థిలో ప్రతిభాసామర్థ్యం ఉండాలని, ప్రతీ ప్రయోగానికి కావాల్సిన పరిజ్ఞానం దిశగా ఆలోచించాలని, తమ ప్రయోగానికి సంబంధించినదేకాక ఇతర ప్రయోగాలలో గల ఉపయోగాలను తెలుసుకొనుట ద్వారా ఇతర విభాగాలలో వారు అనుసరిస్తున్న మెళకువలను తెలుసుకోవాలని ఆయన ఈసందర్భంగా సూచించారు.

**- పరికరాల ప్రదర్శన..:**
యాంత్రిక విభాగంలో 3డి ప్రింటర్, మిషన్ వాయుజీల్, కాంపోజిట్ ఫైబర్స్, ప్లాస్టిక్ ద్వారా ఇంధనాన్ని తయారుచేయు పరికరాలను ప్రదర్శించినట్లు తెలిపారు.

సివిల్ విభాగంలో లైట్ ఎమిటింగ్ కాంక్రీట్, హైస్ట్రెంగ్త్ కాంక్రీట్, ఆర్‌సీసీ స్ట్రక్చర్- కన్‌స్ట్రక్షన్ విభాగానికి ఉపయోగపడే లక్షణాలు గలదని ప్రదర్శించారన్నారు.

ఎలక్ట్రికల్ విభాగంలో "కోల్ మైనింగ్ మానిటరింగ్ సిస్టమ్, వాయిస్ కంట్రోల్డ్ స్మార్ట్ హోమ్" ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు తెలిపారు.

కంప్యూటర్స్ విభాగం నుంచి "ఇమేజ్ జనరేషన్ మోడల్", "రియల్ టైమ్ యాక్సిడెంట్ డిటెక్షన్, యాంబులెన్స్ రెసిక్యూ యూజింగ్ డీప్ లర్నింగ్" ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయని తెలిపారు.

ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి "ఐఓటి బేస్డ్ ఉమెన్ సేఫ్టీ స్మార్ట్ సిస్టమ్", " ఐఓటీ బేస్డ్ సర్వేలియన్స్ రోబోట్ " ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు.

పరిశోధనా పత్రాలను వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ పరిశోధనా ఫలితాలను పత్రాల ద్వారా తెలిపారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఈనెల 10వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడగింపు

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే గడువును ఈనెల 10వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెటన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పలుపార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిక

*తరిగొప్పుల, మే 8 ప్రభాతవార్త :*



మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీల నుంచి బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తాజామాజీ సరనంచ్ వీరేందర్, అంకం ఆనందం, మంచినీళ్ల రమేష్, గొలుసుల రామరాజు, మిడ్లాపురం యాదగిరి, రాజు, జొన్నగోని శ్రీనివాస్, పలుచని చిరంజీవి తదితరులు పార్టీలో చేరారు. తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, మంద చంద్రయ్య, శివకుమార్, ఎర్రవెల్లిపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొడ్వటూరు ఎంపీటీసీ కాంగ్రెస్‌పార్టీలో చేరిక

*బచ్చన్నపేట, మే 8 ప్రభాతవార్త :*



మండలంలోని కొడ్వటూరు గ్రామ ఎంపీటీసీ నీల శైలజ రమేష్ బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, కొడ్వటూరు గ్రామశాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్, గంగం బుచ్చిరెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, గంగరబోయిన మహేందర్, దిడ్డిగె రమేష్, గుర్రపు బాలరాజు, మాసపేట రవీందర్‌రెడ్డి, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ

*పినపాక, మే 08, ప్రభాతవార్త*
మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి దానిలోని కాపర్ వైర్‌లను చోరీ చేసిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇ.బయ్యారం గ్రామానికి చెందిన కంది అచ్చిరెడ్డి పొలంలో, గట్ల బాలకోటిరెడ్డికి చెందిన పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను చోరీ చేశారు. గమనించిన స్థానికులు విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. ఏఈ కావ్య సంఘటనా స్థలానికి పరిశీలించి అనంతరం స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్‌కు 4 రోజులు సెలవులు

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు లోక్ సభ ఎన్నికల సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రసాద్‌రావు ఒక ప్రకటణలో తెలిపారు. రైతు సోదరులకు, వ్యాపారస్తులకు, అడ్తిదారులకు మరియు కార్మికులకు లోకసభ ఎన్నికలు 2024 సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్,వరంగల్ ఆదేశానుసారం తేదీ.11.05.2024 నుండి 14.05.2024 వరకు ఏఎంసి,నర్సంపేట నందు జరుగు క్రయ,విక్రయాలకు సెలవు ప్రకటించడమైనదని తెలిపారు.కావున రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి తేదీ.11.05.2024 నుండి 14.05.2024వరకు (4)రోజులు మీ యొక్క వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డునకు అమ్మకానికి తీసుకురావద్దని తెలియపరచడమైనది.తిరిగి తేదీ.15.05.2024 బుధవారం రోజున మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా జరుగునని తెలియజేశారు.

## నిర్మాణాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలు తొలంగించాలి

నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త



గృహ నిర్మాణాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని కోరుతూ స్థానిక విద్యుత్ ఏఈఓకి వివిధ సంఘాల నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్‌లు మాట్లాడుతూ మండలంలోని ముచింపుల తండాతో పాటు ముచింపుల గ్రామాలకు చెందిన బోట్ల మొగిలి, కొయ్యడ కుమారస్వామి, ఆంగోతు సురేందర్ నాయక్‌లు నూతన గృహ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా గృహ నిర్మాణానికి 11కెవి విద్యుత్ తీగలు అడ్డుగా ఉండి ఆటంకం కలిగిస్తున్నాయని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి గృహ నిర్మాణాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను వేరే చోటుకు మార్చాలని కోరారు.అనంతరం వినతిపత్రాన్ని స్థానిక ఏఈఓకి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## గాలి భీభత్సానికి రేకుల షెడ్డు ధ్వంసం

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త




మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలుల భీభత్సానికి పట్టణంలోని పాఖాలరోడ్‌లోని ఆడెపు రమాదేవికి చెందిన రేకుల షెడ్డు ధ్వంసంమైంది.భారీగా వీచిన గాలులకు షెడ్డుపైన రేకులతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులు కూడా ధ్వంసమయ్యాయి.అదే సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు ప్రాణాప్రాయం నుండి బయటపడ్డారు.సుమారు రూ.లక్ష విలువ చేసే వస్తువులు ధ్వంసమైనట్లు బాధితురాలు రమాదేవి తెలిపింది.రమాదేవిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్‌లు పరామర్శించారు.

## తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,మే8,ప్రభాతవార్త



పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ సిఐ బి.హతిరాం అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు, కళాశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటిచిందనందున వారిపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలు చెరువులు, బావులు, కుంటలకు ఈత నేర్చుకోవడం కొరకు వెళ్లకుండా చూడాలన్నారు. ఒకవేళ వారు వెళ్లాల్సి వస్తే వారివెంట తల్లిదండ్రులు తప్పనిసరిగా వేళ్లాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, సరైన వాహన పత్రాలు లేని వాహనాలు నడుపోద్దన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఎస్సైలు ఎస్.కె తాహెర్‌బాబా, గండ్ర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖమ్మం కల్చరల్, మే 8, ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ రెడ్ క్రిసెంట్ మూవ్‌మెంట్ ఫౌండర్ జీన్ హెన్రీ డ్యూనంట్ పేరున జన్మదినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే బ్లడ్ డోనేషన్ క్యాంపు ఇండియన్ రెడ్ క్రాస్ అనుబంధ సంస్థ ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారిచే జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆఫీసు నందు మంగళవారం దిగ్విజయంగా జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ బ్లడ్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ముందుగా జీన్ హెన్రి డ్యూనంట్ చిత్రపటంకు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బ్లడ్ దోనేషన్‌కు 56 మంది యువతీ యువకులు పాల్గొని బ్లడ్ డోనేషన్ వేశారు. ఈ బ్లడ్ ప్యాకెట్స్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకుకు తరలించనైనది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ బ్లడ్ డోనేషన్ పట్ల యువతి యువకులకు అవగాహన కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు బ్లడ్ డోనేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాదినేని జనార్దన్‌రావు, ప్రధాన కార్యదర్శి యస్.సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్దన్‌రావు, ఖమ్మంజిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఈసి మెంబర్స్, కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి, వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు,అనాసి రాధాకృష్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, తాత రాఘవయ్య, జె.ఉపేందర్‌రెడ్డి, టిఎస్‌రాజు, గట్టు మోహన్‌రావు, జి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 8 ః



సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి అని, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏరియా పర్సనల్ డిపార్టుమెంటు అధికారులు పీవోఏలు, డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి డిపార్టుమెంటులో పనిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. టైమ్ బాండ్, క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ పాలసీలు తదితర అంశాలను సంమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం అవినాష్, సీనియర్ పీవోలు ఎస్.శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, మధు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం గొపల్లి గ్రామంలో భయ్యా రాజారావు నిరుపేద కుటుంబం. రెక్కాడితే కానీ డొక్కడని రాజారావు అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్ళగా కడుపులో ప్రేగు ఇన్‌ఫెక్షన్ అయిందని, వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలపడంతో దిక్కుతోచని స్థితిలో నిరాశకు తీవ్ర నిరాశకు లోనయాడు. విషయం తెలుసుకున్న తన చిన్న నాటి బాల్యమిత్రుడు కొంగూరి వెంకటేశ్వర్లు పరామర్శించాడు. తమతో చర్లలోని జడ్పీహెచ్ఎస్‌లో 1990 -1991లో 10వ తరగతి చదువుకున్న మిత్రులకు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందించగా మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. దీంతో చర్ల మండల వాసులు 1990 -1991లో చదువుకున్న బ్యాచ్ మిత్రులు ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా ఇస్తారని, ఇలాగే వారి సేవలు కొనసాగాలని కొతాబు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడారి సత్యనారాయణ, పున్నం రామకృష్ణ, రాజేశ్వరి, గొంగూరి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రవి, మన్యం లోకేష్, కొంగూరు రామకృష్ణ, తడికెల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## అక్రమంగా ఇంటిని కూల్చడం సరికాదు

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

ప్రభుత్వానికి ఇనాంగా ఇచ్చిన నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో ఉండబడిన ఇల్లు 712/1గాంధీ నగర్ కొందరు ప్రయివేటు వ్యక్తులు అక్రమంగా కూల్చివేస్తున్నారని ఈ విషయంపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు గతంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త దొడ్డ మోహన్‌రావు తన తల్లి పేరిట ఉన్న 1-712/1 ఇంటిని ఖాళీ స్థలాన్ని గత ప్రభుత్వ హయాంలో అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీకంత్ జీవన్‌పాటిల్‌కి అప్పటి భారీ నీటి పారుదల శాఖ మాత్యులు తన్నీరు. హరీష్‌రావు సమక్షంలో ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇంటి తాళాలు ప్రభుత్వానికి ఇనంగా ఇస్తున్నామని ఇట్టి ఇంటిని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు అందచేసినాడు కానీ ఇప్పుడు నర్సంపేట మండలంలోని కొంత మంది ప్రయివేటు వ్యక్తులు దొడనడ మోహన్‌రావు మాకు అమ్మినాడని అంటూ అట్టి ఇంటిని కూల్చి వేస్తున్నారు. ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని నర్సంపేట బిజెపి నాయకులు కోరారు.

## నేటి రాజ్యాంగ పరిరక్షణ ప్రజా సదస్సును విజయవంతం చేయాలి

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త



పట్టణంలో నేడు వాసవి కళ్యాణమండపంలో నిర్వహించే తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో భాకత రాజ్యాంగ పరిరక్షణ ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫేసర్ కోదండరామ్, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటరి అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్, ప్రొఫేసర్ కే.వెంకట్‌నారాయణ హాజరవుతున్నట్లు కావున ఈ సదస్సును అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, సోలినత సాయికుమార్, గుంటి సంజీవ, సాంబరాతి మల్లేశం పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీపతి శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ మృతురాలి కుటుంబానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# పనులు పూర్తికావస్తున్న అందని బిల్లులు

-అడ్వాన్స్‌లు ఇచ్చామంటున్న అధికారులు
-లబోదిబోమంటున్న గుత్తేదారులు
-అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం
-రూ. 79.17 లక్షల నిధుల కూటాయింపు

చిట్యాల, మే 8, ప్రభాతవార్త

దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడం లేదనే చందంగా మారింది. అభివృద్ధి పేరట అమ్మ ఆదర్శ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమైనా చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం విమర్శలకు తావిస్తుంది. మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షించి, బిల్లులు చెల్లింపులు చేపట్టాల్సి ఉంటుంది. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు బిల్లులు చేయకపోవడం వల్ల తమకు తీవ్ర నష్టం తో పాటు, తెచ్చిన కాడ వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయని గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ



పాఠశాలల పేరుతో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక నిధులు కేటాయించింది. మండలానికి రూ. 79.17 లక్షల నిధులను మంజూరు చేసింది. గిద్ద ముత్తారం యుపిఎస్ కు రూ. 4.36 లక్షల నిధులు, ఎంపీపీ ఎస్ వెంచరామికి రూ. 2.30, ఎంపీపీ ఎస్ ఒంటిపతాండకు రూ. 3.70, ఎంపీపీ ఎస్ చైన్‌పాకకు రూ. 1.90, పిఎస్ అందుకు తాండకు రూ. 2.46, ఎంపీపీ ఎస్ నవాబుపేట హరిజనవాడ పాఠశాలకు రూ. 4.50, యుపిఎస్ చింతకుంట రామయ్యపల్లికి రూ. 3.80, ఎంపీపీ ఎస్ నవాబుపేటకు రూ. 2.95, ఎంపీపీ ఎస్ కైలాపూర్ కు రూ. 2.30, ఎంపీపీ ఎస్ కొత్తపల్లి కి రూ. 2.60, ఎంపీపీ ఎస్ వాసిగడ్డ తండా కు 5.75, ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం తండ కు రూ. 5.00, ఎంపీపీ ఎస్ కొత్తపేట కు రూ. 4.00, ఎంపీపీ ఎస్ ఒడితలకు రూ. 4.70, ఎంపీపీఎస్ గాంధీ నగర్ కు రూ. 3.25, ఎంపీపీ ఎస్ భీష్మనగర్ కు రూ. 2.60, ఎంపీపీ ఎస్ బావు సింగ్‌పల్లికి రూ. 3.40, ఎంపీపీ ఎస్ తిరుమలాపూర్ కు రూ. 4.15, ఎంపీపీ ఎస్ వెంకట్రావుపల్లి (సి) కి రూ. 3.10, ఎంపీపీ ఏలేటి రామయ్యపల్లికి రూ. 2.40, ఎంపీపీఎస్ ముచ్చినపర్తికి రూ. 4.50, ఎంపీపీఎస్ దూతుపల్లికి రూ. 2.40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి, పను లు ప్రారంభించాల్సిందిగా గత నెల ఆదేశాలు జారీచేసింది. మంజూరైన నిధులను పనుల పురోగతిని బట్టి పంచాయితీరాజ్ ఏఈ చేసిన ఎంబిల ఆధారంగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివో అధ్యక్షురాలు నిధులను డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే పనుల పురోగతిని అధికారులు నిధులను డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే పనుల పురోగతిని అధికారులు అంచనా వేయకుండా, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేస్తూ గుత్తేదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహాటంగా చెబుతున్నారు. అయితే పనుల కోసం ప్రభుత్వం అడ్వాన్సులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి, ఇందుకు భిన్నంగా మండల స్థాయి అధికారులు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. పర్సేంటేజీల సాకుతో పనుల్లో పురోగతి ఉన్న సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు స్పందించి తమకు బిల్లులు చెల్లించాలని గుత్తేదారులు వేడుకుంటున్నారు.

## నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త



భూపాలపల్లి పోలీసులు బుధవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రూ. 1,10,080 నగదును సీజ్ చేసి ఎన్నికల అధికారులకు అప్పగించారు. భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ విగ్రహం వద్ద పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకుపోతున్న డబ్బును సీజ్ చేసి ఎలక్షన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త




పార్లమెంట్ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ కోరారు. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్టీలు సహకరించాలని, స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్‌ను అనుసరించి తమ తమ పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, ఎన్నికల కోడ్ అతిక్రమించి ప్రవర్తించవద్దని అన్ని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

గణపురం, మే 8, ప్రభాతవార్త



జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గణపురం మండల మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో, జిల్లాలోని అన్ని మండలాల్లో వరి పంట గాలికి పూర్తిగా నెలకొరిగి, దెబ్బతిందని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే పార్టీలో చేరికలపై ఉన్న శ్రద్ధ రైతులపైలా కొంచెం రైతులపై పెట్టి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నష్టపరిహారం వచ్చేలా సహకరించాలని, లేని పక్షంలో రైతులను సంఘటితం చేసి జిల్లాలో నష్టపరిహారం కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే రైతుబంధు, రుణమాఫీ లేక రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో రైతుల పై గాలి వర్షం పిడుగుపడినట్లు అయిందని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.

## పిడుగుపాటుకు పశువు మృతి



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

భీమదేవరపల్లి గ్రామంలో పిడుగుపాటుకు పశువు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు చీరాల వెంకటయ్య రూ.లక్ష విలువ కలిగిన రెండు పశువులతో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం వలన వ్యవసాయ పశువు ఆకస్మికంగా గాలివానతో పాటు పిడుగుపాటుతో రూ.50వేలు విలువ కలిగిన పశువు మృతి చెందడంతో కన్నీరు మున్నీరై ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. గ్రామస్తులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు.

## గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రాజెక్టు మేనేజర్ భానుప్రసాద్‌ను కోరారు. బుధవారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భానుప్రసాద్‌ను కలిసి గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించగా పరిష్కరించుటకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్, సిహెచ్ సదయ్య, నాయకులు అలీం, శంకర్, నరెడ్ల సంపత్, చీర్ల రాజేష్, హరిక్రిష్ణ, సంగం శ్రీనివాస్, రాంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఉపాధి హామీ కూలీలకు గాయాలు

పర్వతగిరి, మే 8, ప్రభాతవార్త



బట్టుతండ ఉపాధి హామీ పనులకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడడంతో హసావాత్ లలిత, హసావాత్ ఐకమ్మలకు తీవ్ర గాయాలు అయ్యాయి. హసావాత్ కమిలి, బిద్రి ,శాంత, నీలమ్మ, విజయ,బుజ్జిలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు.స్వల్ప గాయాలైన పలువురిని చికిత్స చేసి ఇంటికి పంపించగా మరికొందరు ఎంజీఎంలోనే చికిత్స పొందుతున్నారు.వారిని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు.

## ఎంఎల్‌సి ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలు

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి ఉప ఎన్నిక స్థానానికి భూపాలపల్లి పట్టణంకు చెందిన గుగులోత్ సంతోష్‌నాయక్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు స్వతంత్ర్య అభ్యర్థిగా గుగులోత్ సంతోష్‌నాయక్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పోరిక రాహుల్‌నాయక్, అజ్మీర అనిల్‌కుమార్ ఉన్నారు.



# అకాల వర్షం, గాలి దుమ్ము బీభత్సం

**దెబ్బతిన్న వెయ్యి ఎకరాల మామిడితోటలు**

**విరిగిపడ్డ 54 విద్యుత్ స్తంభాలు**

**మూడు గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం**

**అప్రమత్తమై విద్యుత్‌ను పునరుద్ధరించిన యంత్రాంగం**

**సత్తుపల్లి, మే 08, ప్రభాతవార్త:** గత వారం రోజుల నుండి తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం మూలంగా ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా ఎండతీవ్రతకు ఇబ్బందులకు గురైన ప్రజలకు సోమ, మంగళవారాలు కురిసిన అకాల వర్షాల ప్రభావంగా వాతావరణం చల్ల బడటంతో కొంత ఉపశమనం లభించింది. సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో సత్తుపల్లిలో అక్కడక్కడ కురిసిన అకాల వర్షం, గాలి దుమ్ము బీభత్సం మూలంగా మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మామిడి కేవలం 60 శాతమే కాపు ఉండటంతో ఈ అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావం మూలంగా వేంసూరు, పెనుబల్లి మండలాల్లో తోటలపై ఆశలు పెట్టికున్న రైతాంగానికి గాలి దుమ్ము ప్రభావం మూలంగా మామిడి కాయలు నేల రాలడంతో ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఉద్యాన వన శాఖ అధికారుల లెక్కల ప్రకారం వేంసూరు, పెనుబల్లి మండలాల్లో వెయ్యి ఎకరాల మామిడి తోటల్లో చేతికి వచ్చినటువంటి మామిడి కాయలు గాలి దుమ్ము ప్రభావంగా నేల రాలాయాయని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ మామిడి తోటల కాపు అంతంత మాత్రంగా ఉండటం వల్ల ఈ అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావం వల్ల తోటలకు పెట్టిన పెట్టుబడులు సైతం ఈ ప్రకృతి ప్రభావం మూలంగా ఈ తోటలపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా గాలి దుమ్ముతో పాటు వచ్చిన అకాల వర్షం ప్రభావంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో చెట్లు మరియు కొమ్మలు విద్యుత్ స్తంభాల తీగలపై పడి 54 విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో ఆయా గ్రామాల్లో దాదాపు 3 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



సాయంత్రం సమయంలో గాలి దుమ్ముతో పాటు వచ్చిన ఈ వర్షం ప్రభావం మూలంగా పలు ప్రాంతాల్లో పొలాల్లో ఆరబెట్టిన వరి సైతం పరదాలు కప్పినా కూడా వర్షపునీటికి తడిచి ముద్దయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, అప్రమత్తమైన అధికారులు : -**



సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సోమ, మంగళవారాలు గాలి దుమ్ముతోపాటు వచ్చిన అకాల వర్షం వల్ల పలు మండలాల్లో 54 విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతినగా, విద్యుత్‌కు మూడు గంటల పాటు అంతరాయం ఏర్పడగా, సమాచారం తెలుసుకున్న వెంటనే సత్తుపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎల్. రాములు, ఏడిఇ ప్రసాద్ బాబుల ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన ఆయా ప్రదేశాల వద్దకు వెళ్లి విరిగిపడిన స్తంభాల స్థానే కొత్త స్తంభాలు వేసి రాత్రికి రాత్రే విద్యుత్‌ను పునరుద్ధరించడం జరిగింది. ఈ అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావం మూలంగా పెనుబల్లి మండలంలోని టేకులపల్లి, కొప్పెనగుంట్ల, భవన్నపాలెం, పెరిగికుంట, వెంకటాపురం తదితర గ్రామాల్లో 31 విద్యుత్ స్తంభాలు, వేంసూరు మండలంలో రాయుడుపాలెం, గూడూరు, రామన్నపాలెం తదితర గ్రామాల్లో 15 విద్యుత్ స్తంభాలు, తల్లాడ మండలంలో అంజనాపురం, అన్నారుగూడెం గ్రామాల్లో మూడు విద్యుత్ స్తంభాలు, సత్తుపల్లి మండలంలో కిష్టాపురం, తుంబూరు గ్రామాల్లో రెండు విద్యుత్ స్తంభాల చొప్పున మొత్తం నియోజకవర్గ పరిధిలోని 54 విద్యుత్ స్తంభాలు దెబ్బ తినడంతో వాటి స్థానంలోనే కొత్తగా విద్యుత్ స్తంభాలు వేసి ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా అదే రోజు రాత్రి విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందని డిఈ ఎల్. రాములు తెలిపారు. పై గ్రామాల్లో విద్యుత్ లైన్లు పునరుద్ధరించడంలో యుద్ద ప్రాతిపదికన పెనుబల్లి ఏడిఈ యాదగిరి, ఏఇ రవితేజ, సత్తుపల్లి ఏఈ శరత్‌బాబు, రూరల్ ఏఇ సుజాత, తల్లాడ ఏఇ రాజేష్, వేంసూరు ఏఇ అంకారావు, రాయుడుపాలెం ఏఇ అనీల్ కుమార్‌లు ఉన్నారు.

## నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలి : అదనపు కలెక్టర్

**ఖమ్మం,మే 8, ప్రభాతవార్త:** 2023-24 సంవత్సరము ఖరీఫ్ మిల్లింగ్ కొరకు కేటాయించిన ధాన్యము సిఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు, ఎఫ్‌సిఐ అధికారులతో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఆర్ బియ్యం తరలింపులో ఎదురు అవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. రైస్ మిల్లర్లకు ఇవ్వవలసిన గోనె సంచులు, ఎఫ్‌సిఐ వారి వద్ద బియ్యం దిగుమతి కొరకు సరిపడ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరుకు రైస్ మిల్లర్లందరూ ఇవ్వవలసినబియ్యం ఎఫ్‌సిఐకి అప్పగించవలసిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.



## సాయుధ విప్లవ యోధుడు సీతారామరాజు

**పివైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్**

**రఘునాథపాలెం, మే 8, ప్రభాతవార్త:**



గిరిజన ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులను రాజకీయ చైతన్యంచేసి బ్రిటిష్ వారిపై సాయుధ విప్లవ పోరాటాలు చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ కొనియాడారు. రఘునాథపాలెం మండలం ర్యాంక తండాలో 100వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు అడవిలో తమ హక్కుల కోసం అడవి సంపద కోసం యుద్ధం చేసి నేలకొరిగిన విప్లవ వీరుడని అలాంటి యోధుడుని స్మరించుకోవడం గొప్ప అదృష్టమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి తూటాలకు ఎదురొడ్డి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి మహానీయుడు స్ఫూర్తితో యువతి యువకులు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పాలకులు వ్యవహరిస్తున్నతీరును ఎండగట్టాలని అప్పుడు మాత్రమే నిజమైన అల్లూరికి నివాళులు అర్పించిన వారమవుతున్నారని తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రమేష్, బాలోసింగ్, చంటి, బజావత్ శ్రీను, బాషా, కేలోతు పాప, కేలోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సీజన్‌కు సన్నద్ధమవ్వాలి

**కలెక్టర్ ప్రియాంక అలా**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే8 - ప్రభాతవార్త:** రాబోయే వ్యవసాయ సీజన్‌కు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో విత్తనాలు- ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో సాగు విస్తీర్ణానికి తగినన్ని పత్తి, మొక్కజొన్న, మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.విత్తనాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్ గరిష్ట అమ్మకపు ధర రూ.864 మించకుండా చూడాలన్నారు. నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని నివేదికలను వెల్లడిస్తున్న దృష్ట్యా సాగు విస్తీర్ణం పెరుగుదలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు, డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే డీలర్లపై చట్టప్రకారం కఠిన చర్యలుంటాయన్నారు.





జిల్లావ్యాప్తంగా పత్తి 2,16,625 ఎకరాల్లో, మొక్కజొన్న 60,200 ఎకరాల్లో మిరప 32,168 ఎకరాల సాగుకు ప్రణాళిక ఉందని, దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. విడి విత్తనాలు, గుడ్డ సంచుల్లో అమ్మే వాటిని రైతులు కొనుగోలు చేయవద్దని కోరారు. వ్యవసాయశాఖాధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణల ప్రకారం అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధిహామి పథకంలో చెరువుల పూడిక తీసిన మట్టిని వ్యవసాయ భూముల్లో వాడుకునేలా రైతులకు అవగాహనను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఉద్యాన - పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకారశాఖ అధికారి ఖుర్షిద్, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## నవీన్ సేవలు మరువలేనివి

*పెద్దవంగర,మే8,ప్రభాతవార్త*



మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్ తాళ్లపల్లి నవీన్ గత రెండు రోజుల క్రితం విద్యుత్‌షాక్‌తో మరణించగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశ్వసిని ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన్ విద్యుత్‌షాక్‌తో మరణించడం చాలా బాధకరం అని అన్నారు. నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో నెమరుగొమ్ముల ప్రవీన్‌రావు, దుంపల శ్యామ్, మురళిగౌడ్, సతీష్, పన్నీరు వేణు, హరికృష్ణ, సమ్మయ్యగౌడ్, శ్రీనివాస్, సుధాకర్, సతీష్, ఉపేందర్, బిక్షపతిరెడ్డి, వెంకన్న, యాదగిరి, ఉప్పలయ్య, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహ, కొమురయ్య, నరేష్, వీరమల్లు, మహేష్, అఖిల్, చందు, విజయ్ తదితరులు ఉన్నారు.

## విక్టరీ వెంకటేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :*

ప్రముఖ సినీ హిరో విక్టరీ వెంకటేష్‌ను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :*

మణుగూరులో ఇటీవల గుగ్గలోతు మురళీకృష్ణపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. డిఎస్పి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పీకే-1 ఇంక్లైన్ సెంటర్ విఠల్‌రావునగర్‌కు చెందిన గుగ్గలోతు మురళీకృష్ణను హత్యచేయాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 5న అదే ప్రాంతానికి చెందిన కుర్రం నాగేశ్వరరావు అనే వ్యక్తి కత్తితో దాడి చేసి పొడిచాడు. ఈ హత్యయత్నంకు పాల్పడిన కుర్రం నాగేశ్వరరావును బుధవారం అరెస్టు చేసి అతడి వద్ద నుండి కత్తి స్వాధీనం చేసుకుని మణుగూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## ధాన్యం ఎగుమతులకు లారీల కొరతలేకుండా చూడాలి

*అశ్వాపురం,మే08,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి సాగుచేసిన రైతుల ధాన్యం కాంటాలు పూర్తయినా లారీలు రాక,అకాల వర్షాలకు ధాన్యం బస్తాలు తడుస్తున్నాయని లారీల కొరతలేకుండా చూడాలని బుధవారం రామచంద్రాపురం రైతులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో చరవాణిలో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో రైతులు పాయంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ

*పినపాక, మే 08, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి దానిలోని కాపర్ వైర్‌లను చోరీ చేసిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇ.బయ్యారం గ్రామానికి చెందిన కంది అచ్చిరెడ్డి పొలంలో, గట్ల బాలకోటిరెడ్డికి చెందిన పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను చోరీ చేశారు. గమనించిన స్థానికులు విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. ఏఈ కావ్య సంఘటనా స్థలానికి పరిశీలించి అనంతరం స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## వలస గ్రామంలో మలేరియాపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మారుమూల అడవుల్లోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపెల్లిలో మలేరియాపై అవగాహన కల్పించారు. తొలుత గ్రామంలో మాస్ స్క్రీనింగ్ నిర్వహించారు. అనంతరం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో గొంది వెంకటేశ్వర్లు, ఎస్‌యువో లింగ్యానాయక్, పుష్పారాణి, రాంప్రసాద్, కనకదుర్గ, శైలజా, రాధ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీకి అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హై స్కూల్ విద్యార్థినీ ఉప్పుతల మానస ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ పాయింట్లు సాధించడం పట్ల ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. తొలుత విద్యార్థినీని వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, రామాచారి, పవన్‌కుమార్, నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :*

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలోని మంత్రి నివాసంలో మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ మాజీ నాయకులు వి.ప్రభాకర్‌రావుతో సహా 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వూకంటి ప్రభాకర్‌రావుతోపాటు 40 మందికి నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త



## మృతుని కుటుంబాన్ని పరామర్శా

*నెల్లికుదురు, మే 8, ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పొరెండ్ల లక్ష్మయ్య కుమారుడు పొరెండ్ల మనోజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,బుధవారం కాంగ్రేస్ పార్టీ యువ నాయకులు కాసం రంజిత్‌రెడ్డి,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,గంగిడి ఎల్లారెడ్డిలు జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం ఆర్ధిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన తలరాతలు మారెదెప్పుడు

### ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న ముసలవ్వ

*చిన్నగూడూరు,మే8,ప్రభాతవార్త*



గత రెండు,మూడు రోజుల క్రితం నుండి కురుస్తున్న అకాల వర్షాలకు గూడు చెదిరిపోవడంతో ముసలవ్వ రోడ్డున పడిన దీన స్థితి చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె.. గ్రామానికి చెందిన సందెనబోయిన సరోజన భర్త గత ఎనిమిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు బ్రతుకు దెరువు కోసం హైద్రాబాద్ వెళ్లగా కూతురుకి వివాహం చేయగా అనివార్య కారణాల వల్ల ఆమె భర్త కూడా చనిపోవడంతో తనుకున్న ఇద్దురు కుమారులను పోషించికుంటూ జీవనం సాగిస్తుంది. దీంతో సరోజనమ్మ ఏకాగిగా మిగిలింది. కాగా ఆమెకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ఇటుక పెల్లలను పేర్చి దానిపై టార్పలిన్ ఏర్పాటు చేసుకొని జీవిస్తుంది. ఇటీవల గత రెండు,మూడు రోజుల క్రితం భారీ ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు టార్పలిన్ పూర్తిగా రంధ్రాలు పడడంతో వర్షపు దార ఇంట్లో పడడంతో దిక్కు తోచని స్థితిలో గతంలో ఆమె కట్టుకున్న చిన్న బాత్‌రూంలో ఇంటికి అవసరమయ్యే నిత్యావసర సరుకులు తడువకుండా అందులో పెట్టుకొని జీవనం సాగిస్తుంది. ఇంతటి దీన స్థితిలో ఉన్న ముసలవ్వను చూసిన ప్రతి ఒక్కరు అయ్యోపాపం అనడం తప్పా సహాయం చేసేవారు లేరు. గత ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వలేదని ఇప్పుడైనా నూతన ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో తనకు ఇల్లు వస్తుందని ఆ ముసలవ్వ ఎదురు చూస్తుంది. ఇప్పటికైనా తన దీన స్థితిని చూసిన ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని ముసలవ్వ వేడుకుంటుంది.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళ ాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలి

## సమీక్ష సమావేశంలో రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్



**ఖమ్మం, మే 8, ప్రభాతవార్త:**

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర్ నంద్ మిశ్రాలతో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు దగ్గర్లో ఉన్నట్లు స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్‌కు ముందు సైలెన్స్ పీరియడ్‌లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సమానమని, ప్రతి ఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి చెక్ పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జనసమ్మర్ధం ఉన్న ఆవాసాల్లో, వీధుల్లో, గల్లిలో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహరా చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ టర్నోవర్ తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లను భయబ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే క్విక్ రెస్పాన్స్ టీమ్‌కి సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని, గూడ్స్ సెక్షన్‌లోను తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. ఫంక్షన్‌హాళ్లలో శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక కుల సంఘాల సమావేశాలు, ఫెక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, ఫంక్షన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పం దించి, పరిష్కరించాలని, ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలని అన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాం తాల సందర్శన చేస్తూ ఉండా లన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్‌లపై దృష్టి పెట్టా లన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు. వ్యయ పరిశీలకులు శంకరనంద్ మిశ్రా మాట్లాడుతూ ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాం తాలు గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టా లన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలో భాల నియంత్రణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు. సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పోలింగ్ సిబ్బంది విధులకు హాజరుకావాలి

### జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ అధికారుల విధుల నిర్వహణపై ఉపాధ్యాయ యూనియన్లతో రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం పోలింగ్ సిబ్బంది పోలింగ్ విధులకు హాజరుకావాలన్నారు. పోలింగ్ సామాగ్రి తీసుకొనుటకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన అన్నారు. చల్లని త్రాగునీరు, అల్పాహారం, బోజన సౌకర్యం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాలను పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కేంద్రంనుండి రిసెప్షన్ కేంద్రానికి తిరిగి ప్రధాన కార్యస్థానానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఇడిసిలు జారీ చేసినట్లు, వీటిద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారితోషకం చెల్లిస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌తో పాటు, వెల్‌ఫేర్ కిట్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం అన్నిరకాల చర్యలు చేపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, పిఆర్టియు ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఎస్టీయూ ప్రతినిధులు మాధవరావు, ఎస్‌కె కరామత్ అలీ, టిఎస్‌టిటిఎఫ్ ప్రతినిధులు పాపాలాల్, మంగ్యా నాయక్, టిఎస్ యుటిఎఫ్ ప్రతినిధులు రంజాన్, జీవిఎన్ఎం రావు, ఎస్టీఎఫ్ ప్రతినిధులు యాదగిరి,మన్సూర్, టిపిటిఎఫ్ ప్రతినిధులు విజయ్, నాగేశ్వరరావు, ఆర్యుపిపిటిఎస్ ప్రతినిధులు సుచరిత, ఉమాదేవి, టిఎస్టీహెచ్ఎంఏ ప్రతినిధులు వీరస్వామి, పిఆర్టీయుటిఎస్ ప్రతినిధులు రంగారావు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ఖమ్మం కల్చరల్, మే 8, ప్రభాతవార్త:**

ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ రెడ్ క్రిసేంట్ మూవ్‌మెంట్ ఫౌండర్ జీన్ హెన్రీ డ్యూనంట్ పేరున జన్మదినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే బ్లడ్ డోనేషన్ క్యాంపు ఇండియన్ రెడ్ క్రాస్ అనుబంధ సంస్థ ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారిచే జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆఫీసు నందు మంగళవారం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి



చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ బ్లడ్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ముందుగా జీన్ హెన్రి డ్యూనంట్ చిత్రపటంకు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బ్లడ్ డోనేషన్‌కు 56 మంది యువతీ యువకులు పాల్గొని బ్లడ్ డోనేషన్ వేశారు. ఈ బ్లడ్ ప్యాకెట్స్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకుకు తరలించనైనది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ బ్లడ్ డోనేషన్ పట్ల యువతి యువకులకు అవగాహన కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు బ్లడ్ డోనేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాదినేని జనార్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి యస్.సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్ధన్‌రావు, ఖమ్మంజిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఈసి మెంబర్స్, కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి, వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు,అనాసి రాధాకృష్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, తాత రాఘవయ్య, జె.ఉపేందర్‌రెడ్డి, టిఎస్‌రాజు, గట్టు మోహన్‌రావు, జి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా విధులు



# నిర్వహించాలి

## -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 8 :**

సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి అని, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏరియా పర్సనల్ డిపార్టుమెంటు అధికారులు పీవోఏలు, డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి డిపార్టుమెంటులో పనిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. టైమ్ బాండ్, క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ పాలసీలు తదితర అంశాలను సంమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం అవినాష్, సీనియర్ పీవోలు ఎస్.శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, మధు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న విత్తనం మహావృక్షమైంది

- వందలాది మంది చిన్నారులకు సంకల్ప నీడనిస్తోంది
- ఈ సేవలు మరింత విస్తృతం కావాలి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిరణ్, ఆర్టీసీ వైద్యాదికారి ఎ.వి.గిరిసింహారావు
- సంకల్ప ఆధ్వర్యంలో ప్రపంచ తలసేన దినోత్సవం



**కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త:**

పదిహేనేళ్ల క్రితం నలుగురు ఐదుగురు చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వేసిన చిన్న విత్తనం నేడు మహా వృక్షమైందని ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రుడావత్ కిరణ్, ఆర్టీసి సీనియర్ వైద్యాదికారి ఎ.వి.గిరిసింహారావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని గుప్త కోణార్క్ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో తలసేమియాతో బాధపడుతున్న వందలాది మంది చిన్నారులకు వైద్యసేవలు అందించడం గొప్ప విషయమన్నారు. వైద్యుల సహకారం, సంస్థ బాద్యుల చేయూతతో తలసేమియా చిన్నారులు నిశ్చింతంగా జీవిస్తున్నారని అన్నారు. డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ తలసేమియాపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యాది నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సంస్థ బాద్యులు పి.అనిత మాట్లాడుతూ సంకల్ప ఆధ్వర్యంలో 250 మంది పిల్లలకు ఉచిత మెడిసిన్, రక్తం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 11 మంది చిన్నారులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు డి.నారయణమూర్తి, డాక్టర్ సాయి భార్గవ్, డాక్టర్ లక్ష్మీదీప, లలిత, రజిత, పి.పావని,అనురాధ, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరీటి, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సహకరించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,మే2,ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సహకరిస్తేనే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల విధి విదానాలపై జిల్లా లెవల్ మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్, రాములు, డోర్నకల్ సెక్టోరియల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారుల బాధ్యత చాలా కీలకమైందన్నారు. ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల రోజు, ఎన్నికలకు ముందు రోజు ఏం చేయాలో క్షున్నతంగా వివరించారు. మే 10వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సి న కనీస అవసరాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఇదివరకే నోడల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ఏదైనా సమస్య ఉంటే ముందుగానే పరిష్క



రించుకోవాలన్నారు. ప్రస్తుతం వేసవికాలంలో ఓటర్లకు కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఈవియం, వివిప్యాట్‌లలో ఎలాంటి సాకేంతిక లోపం లేకుండా చూడాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, సైదులు, సెక్టార్ ఆఫిసర్‌లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

*మొదటి పేజి తరువాయి :*

సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, పోలింగ్‌కు 72 గంటల ముందు పాటించాల్సి న జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో బిఎల్‌ఓల ద్వారా ఓటర్ల సమాచార స్లిపుల పంపిణీ పూర్తి చేయాలని, 13వ తేదీన జరిగే ఎన్నికల నిర్వహనకు ఈ నెల 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల్లో చేసే ఏర్పాట్లను అంశాల వారీగా ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి సమీక్షించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ పార్కింగ్ ప్లాన్





ప్రణాళికబద్ధంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓలతో కూడిన హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కు ఒక రోజు ముందే క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను చూసుకోవాలని అన్నారు. ప్రతి 20 పోలింగ్ కేంద్రానికి ఒక అధికారిని నియమించి, పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఓటర్ల నమోదు శాతం నివేదిక పంపించాలన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా వారికి వేసవి దృష్ట్యా తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, సహాయ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, వెంకటేష్, సీదమ్ దత్తు, మంగీలాల్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్నికల సర్వేక్షకులు విశ్వ నారాయణ, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పొంది ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 108 భూపాపల్లి నియోజకవర్గ పరిదిలో ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని అన్నారు. నియోజకవర్గంలో 2245 మందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేశామని 4వ రోజుకు 431 మంది



ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ నెల 5వ తేది నుండి జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో 8వ తేది వరకు 1893 (84.32) మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 10వ తేది వరకు ఎన్నికల సంగం పొడిగించినందున ఆయా శాఖల అధికారులు పర్యవేక్షణ చేసి నూరు శాతం పోలింగ్ జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఓటర్లు చివరి తేది వరకు వేచి యుండక ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎప్పటి లాగే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు ఆయన తెలిపారు.

# ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రతీ ఓటరు సామాజిక బాధ్యత

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఓటుహక్కు వినియోగించుకోవడం, వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడం ప్రతీ ఒక్క ఓటరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 13వ తేదీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్‌ను పురస్కరించుకుని ఓటుహక్కు వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు, ఓటింగ్ నమోదుశాతం పెంచేందుకు నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటింగ్‌శాతం అత్యధికంగా నమోదయ్యేందుకు ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిసునతన్న దృష్ట్యా ఓటుహక్కు పొందిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ తమ సెల్‌ఫోన్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఎపిక్ కార్డు నెంబర్‌ను యాప్‌లో నమోదు చేస్తే ప్రతీ ఒక్క ఓటరు తన ఓటుహక్కు ప్రాంతం, పోలింగ్‌కేంద్రం వివరాలు తెలియ చేస్తుందన్నారు. ఇదే రీతిలో ఓటరు సమాచార స్లిప్పు పంపిణీ చేస్తున్నందున ఓటరు పేరుతో సహా ఆయా ప్రాంతం, పోలింగ్ కేంద్రం వంటి వివరాలు



పరిశీలించుకొని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. మహిళా సంఘాలు ఓటింగ్ శాతం వందశాతం నమోదు అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యతగా తీసుకుంటూ ఓటుహక్కు వినియోగించుకునేలా తోటి ఓటర్లను ప్రోత్సహించాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు వినియోగించుకునేలా మహిళలు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం పోలింగ్ విధానం పోలింగ్ సమయం నిర్వహించే తేదీలు తెలియచేశారు. ఈ స్వీప్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ తేది పొడగింపు

*మహబూబాబాద్,మే8,ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వరకు పొడగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ వరకు ఉన్న పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదిని 10తేది వరకు పొడిగిస్టున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

# నా యువ మిత్రుడిని కలిశా... మోడీ ట్వీట్

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజీ షెడ్యూల్‌తో ప్రచారంలో దిగిన ప్రధాని నరేంద్ర మోడీ ఓ చిన్నారితో సరదాగా గడిపారు. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో బీజెపి పార్టీ ఆధ్వర్యంలో జన సభ ఏర్పాటు చేయగా ప్రదాని నరేంద్ర మోడీ ప్రచార ర్యాలీకి వస్తున్న క్రమంలో లక్ష్మీపురం గ్రామం వద్ద ఓ చిన్న పిల్లాడిని ఎత్తుకుని తన కారులో ఆడించారు. దీంతో అక్కడివారు ప్రధాని జౌదార్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించి ఆనందించారు. ఆ ఫోటోను ప్రదాని తన ట్విటర్‌లో పోస్ట్ చేశారు. దానికి నా యువ మిత్రుడిని కలిశా అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ

### -జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి, కేసిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, కొన్నె పీఏసీఎస్‌లు, బచ్చన్నపేట, పోచన్నపేట బసిరెడ్డిపల్లి, కొడ్వటూరు, గోపరాజుపల్లి ఐకేపీలు, చిల్పూరు మండలంలోని రాజవరం, మల్కాపురం, వెంకటాద్రిపేట, లింగంపేట, తరిగొప్పుల మండలంలోని పోతారం, నర్మెట మండలం లోని వెల్దండ, వెంకిర్యాల, పెంబర్తి మండలంలోని నిడిగొండ, ఖిలాషాపురం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి సందర్శించి మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయా లన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను త్వరి తగతిన మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. అకాలవర్షం కార ణంగా ధాన్యం తడిసినచో రైతులు అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి వచ్చిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బచ్చన్నపేట మండలంలోని శ్రీమిత్ర, లక్ష్మీ శ్రీనివాస, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి పరిశీలించారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, మిల్లులకు వచ్చిన ధాన్యం బస్తా లను వెంటనే అన్‌లోడింగ్ చేయాలన్నారు. రోజువారీ సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూరినత చేయాలని తెలిపారు. ఈకేంద్రాల పర్యవేక్షణలో డీఎం సీఎస్ ప్రసాద్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా తదితరులు

